VISALANDHRA VIJAYAWADA PHONE No. 376

*** 4 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. A-230

విశాలాంధ్ర

విజయవాడ] 30-12-1963 * సోమవారం [సంపుటి 13 సంచిక 273

'విశాలాంధ్ర'
చందా వివరాలు

	ఏజంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	28 00	30 00
ఆరు మాసాలు	14 00	15 00
మూడు మాసాలు	7 00	7 75
ఒక మాసం	2 40	2 60

కంచి
ధర్మవరం
బెంగుళూరు
బెనారస్
పట్టుచీరలకు
లక్ష్మీ జనరల్ స్టోర్సు గవర్నరుపేట విజయవాడ

సంపద, అధికార కేంద్రీకరణలవల్ల నైతిక విలువల కేర్పడుతున్న ముప్పు

బొంబాయిలో జరిగిన భారతీయ ఆర్థిక మహాసభలలో సుప్రసిద్ధ ఆర్థికవేత్తల హెచ్చరిక

బొంబాయి డిసెంబరు 28

నేడు మన దేశంలో ఎక్కువ సంపద, ఎక్కువ అధికారం కొద్దిమంది చేతులలో కేంద్రీకరించబడటం ప్రజా జీవనంలో క్షీణతకర ఫలితాలకు దారితీస్తున్నదనీ, నైతిక, ఆధ్యాత్మిక విలువలు పూర్తిగా మృగ్యమై లంచగొండితనం, అవినీతి, అక్రమ లాభాలు, జమాఖర్చులు చూపని దొంగడబ్బు చలామణీ, విజృంభించుతున్నాయనీ అందుచేత సంపద, అధికారాల కేంద్రీకరణను అరికట్టాలనీ నేటితో ఇక్కడ ముగిసిన ఆర్థిక మహాసభల సందర్భంలో పలువురు ఆర్థికవేత్తలు ఉద్ఘాటించారు

'ప్రజాస్వామిక సోషలిజం-అందరి ఆర్థిక సమస్యలు గురించి నేడు మహాసభలలో చర్చించారు

ప్రొఫెసర్ సి ఎన్ వకీల్ చర్చను ప్రారంభించారు ప్రణాళికా సంఘసభ్యుడు డాక్టర్ వి కె ఆర్ వి రావు మాట్లాడారు ప్రజాస్వామిక సోషలిజం సాధించదలచుకున్న సామాజిక శ్రేయస్సుకు ప్రస్తుతం జరుగుతున్న నైతిక విలువల పతనం పూర్తిగా భంగకరమని వీరు తమ ప్రసంగాలలో స్పష్టం చేశారు

శ్రీ వకీల్ మాటాడుతూ దేశంలో లంచగొండితనం జమాఖర్చుల్లో చూపని డబ్బు చెలామణీ అక్రమలాభాలు నైతిక విలువలలో సంక్షోభం దేశంలో విజృంభించడం వలన యువతరంపై పాలా చెడ్డ ప్రభావం కల్గుతుందనీ ఇది దేశానికి ఎంతమాత్రం శ్రేయస్కరంకాదనీ అన్నారు

డాక్టర్ వి కె ఆర్ వి. రావు మాట్లాడుతూ ఆదాయాలకు, జీవనస్థాయికి కనీస పరిమితులను విధించాలన్నారు. సమాజంలోని పై తరగతులవారు గాంధేయ జీవిత విలువలను అలవరచుకోవాలని అన్నారు.

ప్రజా ప్రతిఘటన అవసరం

ప్రొఫెసర్ గ్యాన్‌చంద్ మాట్లాడుతూ సంపద కేంద్రీకరణనూ నిరంకుశాధికార కేంద్రీకరణనూ, ప్రతిఘటించడానికి ప్రజాస్వామిక శక్తులు పెద్ద ఎత్తున ప్రజా వత్తిడులను తీసుకురావాలని అన్నారు. పరిస్థితులు నేడీ విధంగా ఉండగా గాంధీయిజం గురించి, సోషలిజం గురించి మాట్లాడటం ఒక పాడుపాటి కపటనటన అని ఖండించారు ఆర్థికప్రణాళికలు అభివృద్ధి సరియైనవిధంగా ఉండాలనీ సహకార సంఘాలకు పంచాయతీలకు, లఘుపరిశ్రమల రంగానికి తగు ప్రాధాన్యత యివ్వాలనీ అన్నారు

డాక్టర్ ఆర్ కె. హజారీ మాట్లాడుతూ పంచాయతీలు, సహకార సంఘాలు, ప్రైవేటు రంగంలో కొద్దిమంది చేతుల్లో ఆర్థిక కేంద్రీకరణకు సరియైన విరుగుడు కాజాలవన్నారు సంపద కేంద్రీకరణకు విరుగుడుగా మధ్యరకం పారిశ్రామికాభివృద్ధులను అధిక సంఖ్యలో అభివృద్ధిచేయాలన్నారు

డాక్టర్ ఆర్ కె సేన్ మాట్లాడుతూ ఇతర దేశాలపై ఆధునిక యంత్రాలకు సాంకేతిక ఎరిక్షానానికి ఆధారపడటం వలన దాని స్వభావ రీత్యా ఉత్పత్తి సాధనాల కేంద్రీకరణకు దారితీస్తున్న దన్నారు. అందరు దర్జా తప్ప వాడకం సరకులను పెద్ద ఎత్తునతయారు చేయడానికి మనదేశంలో ఇతర సాంకేతిక పరికరాలేవీ అభివృద్ధి చేయలే దన్నారు

సభకు అధ్యక్షత వహించిన డాక్టర్ రాధాకమల్ ముఖర్జీ చర్చను ముగిస్తూ ప్రజాస్వామిక సోషలిజం గురించి ఆర్థికవేత్తలలో ఎన్ని భిన్నాభిప్రాయాలున్నవో దీనినిబట్టి స్పష్టమవుతూందన్నారు వ్యవసాయక పారిశ్రామిక సోషలిజాన్ని నెలకొల్పడానికి దశలవారీ కార్యక్రమాన్ని తయారుచేయాలన్నారు ప్రస్తుత ఆర్థిక అసమానతలను తగ్గించడానికి ఆదాయాలకు పరిమితి విధిగా పెట్టాలన్నారు భూమికి 15 లేక 20 ఎకరాలు గరిష్ట పరిమితి విధించి, మిగులు భూమినిభూమిలేనిపేదలకు పంచిపెట్టాలన్నారు వ్యవసాయ సహకార సంఘాల నేర్పరచి తద్వారా వ్యావసాయిక సోషలిజాన్ని త్వరితపరచాలన్నారు పరిశ్రమలకు సంబంధించినంతవరకు సమిష్టపేరం, కార్మిక భాగస్వామ్యం ఉండాలని అన్నారు

మద్యపాననిషేధ కార్యకర్తలసభలో, దేశమంతానిషేధం పెట్టాలనికోరారు తోకేతలను ఆడిస్తూంది (శంకర్స్‌వీక్లీ సౌజన్యంతో)

వలసదేశాల పట్ల చైనావైఖరిపై భారత ప్రభుత్వ విమర్శ

న్యూఢిల్లీ డిసెంబరు 28

1961 బెల్గ్రేడ్ సభలో పండిట్ నెహ్రూ వలసవిధానమూ - సామ్రాజ్యవాదమూ గురించి అన్న మాటలమీద చైనా ఇండియాల మధ్య జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలలో డిసెంబరు 12 వ తేదీన భారత ప్రభుత్వం చైనా ప్రభుత్వానికి సమాధానంయిస్తూ వ్రాసిన లేఖలో చైనా సామ్రాజ్యవాదాన్నీ, వలసవిధానాన్ని వ్యతిరేకించడం కేవలం స్వప్రయోజన దృష్టితోనే అని వ్రాసింది

బెల్గ్రేడ్‌లో తటస్థరాజ్యాల సభ ముగిశాక అక్కడ నెహ్రూ ఆడిన మాటలకు వ్యాఖ్యానిస్తూ చైనా పత్రికలు వ్రాశాయి

వానిపై జరిగిన ఉత్తరప్రత్యుత్తరాలను విదేశాంగశాఖవారు పత్రికలకిస్తూ వలసవిధానం గురించి చైనా చెప్పేదానికి ఒక సిద్ధాంతం అంటూ లేదన్నారు

బెల్గ్రేడ్ మహాసభలో శ్రీ నెహ్రూ ప్రకటించిన అభిప్రాయాలను చైనీయులు విమర్శిస్తున్నారు అయితే భారతదేశం గోవాను విముక్తిపరచింది. చైనామాత్రం మకావోవంటి వలసప్రాంతాలను అలాగే వుండనిస్తూంది అన్నారు

డిసెంబరు 12 న వ్రాసిన లేఖలో భారత ప్రభుత్వం ఇల్లా వ్రాసింది.

ఈ విషయమై చైనా ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడం భారత ప్రభుత్వాని కిష్టంకాదు

మాజీవలస ప్రాంతాలయిన పాలా సారవాక్ సింగపూర్‌లు స్వతంత్రంపొంది మలయాతో కలసి మలేషియాగా ఏర్పడినప్పుడు చైనా బుద్ధిపూర్వకంగా ఏవో పాకులు కల్పించుకొని అది స్వతంత్రం కావడాన్ని వ్యతిరేకించింది.

పాక్షిక అణ్వస్త్ర పరీక్షల నిషేధ ఒప్పందాన్ని చైనా వ్యతిరేకించింది బాండుంగ్ ప్రకటనలో చెప్పినట్లుగానే అంతర్జాతీయ మధ్యవర్తిత్వం ద్వారా చైనా - ఇండియా తగాదాను పరిష్కరించుకొందామన్న సూచనను చైనా త్రోసిపుచ్చింది, వీటిని గురించి వేరేవ్యాఖ్యానం అవసరం లేదు

ఈ లేఖ చైనా ప్రభుత్వం నవంబరు 14 న వ్రాసిన లేఖకు సమాధానం తన లేఖలో చైనా ఇలా వ్రాసింది:

బెల్గ్రేడ్‌లో జరిగిన తటస్థరాజ్యాల సభలో ప్రధాని నెహ్రూ యిచ్చిన వుపన్యాసాన్ని చైనా పత్రికలు యథాతథంగా ఎప్పట్లాగు వ్రాయడం భారత ప్రభుత్వానికి అదుపు కలిగించింది అందుచేతనే వాదనలో బలం లేకపోయినా చైనాపత్రికల మీద ఆరోపణలు చేయడానికి వెనుక ముందాడలేదు అది నిజానికి అనవసరంగా అల్లరి చేయడంతప్ప వేరుకాదు

'బెల్గ్రేడ్‌లో జరిగిన తటస్థరాజ్యాలసభలో ప్రధాని నెహ్రూ అతిథియ్యగా సాంప్రదాయిక వలసతత్వపు యుగం కడతేరింది ముగిసింది అనీ, సామ్రాజ్యవాదం వలస విధానం, జాతి రక్షణ మొదలయినవని మరుగుబడ్డాయనీ అన్నారు అని అందరూ ఎరుగుదురు ప్రధాని నెహ్రూ ఈ మాటల అర్థం ఏమిటో ఆసియా-ఆఫ్రికా దేశాలలో సరిగ్గా స్థిరమైన అభిప్రాయాలిరవరకే ఏర్పడ్డాయి వాదనలతో వానిని మార్చివేసి ఇండియా ప్రభుత్వం దీనిని వూరికే రాపాడిస్తే చైనా ప్రభుత్వం వాదనలు పెట్టుకోదు.'

ఉగాది సందర్భంలో సోవియట్ ప్రజల ఆశాభావం: పి. టి. ఐ. విలేకరి సమీక్ష

మాస్కో డిసెంబరు 29

1963 లో ప్రారంభమయిన అంతర్జాతీయ ఉద్రిక్తతల తగ్గింపు కొనసాగి నిరాయుధీకరణకు దారితీయగలదనే విశ్వాసంతోను ఆశాభావంతోను మాస్కో కొత్త సంవత్సరంలో అడుగిడబోతున్నది

విభక్త ప్రపంచంలోని వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని శాంతియుత సహజీవనం అన్న సోవియట్ నాయకుల విధానాన్ని స్పష్టంగా బలపరచిన సంవత్సరంగా 1963లో చరిత్రలో వుండిపోగలదని పరిశీలకులు అనుకుంటున్నారు ఈ విధానాన్ని నిక్కచ్చిగా అనుసరించడంవలన మాస్కో పాక్షిక అణ్వస్త్రపరీక్షల నిషేధపు ఒప్పందంపై సంతకాలుచేసే పరిస్థితులు ఏర్పడటం సాధ్యపడిందని పరిశీలకులు భావిస్తున్నారు

అది, నిరాయుధీకరణ లక్ష్యాన్ని సాధించేటందుకై బ్రిటిష్, అమెరికాలతో కలిసి సోవియట్ యూనియన్ తీసుకున్న మొదటిదశ

చైనానాయకులు ఈ ఒడంబడికపట్ల తీవ్రమైన వ్యతిరేకతను వెల్లడిస్తున్నప్పటికీ సోవియట్ యూనియన్ దానిపై సంతకం చేయడం జరిగింది అయితే ఇది పశ్చిమరాజ్యాల వారికి ఇచ్చిన మినహాయింపు సదుపాయంకాదు కాని ఈనాటి పరిస్థితులను అవసరాలను వాస్తవికదృష్టితో అంచనా వేయడమే.

మాస్కో ఒప్పందం వలన ఉత్పన్నమయిన ప్రభావాలు ప్రపంచమంతటా కనపడ్డాయి బారాస జనరల్ అసెంబ్లీ చర్చలలో ప్రతిబింబించాయి అంతరిక్షంలో అణ్వాయుధాలు ప్రవేశపెట్టకూడదని అన్నిదేశాలను కోరే తీర్మానాన్ని బారాస అసెంబ్లీ ఆమోదించింది

మాస్కో ఒప్పందంవలన సోవియట్-అమెరికా సంబంధాలలో శీఘ్రగతిన అభివృద్ధి కనపడింది అంతర్జాతీయ అణుమాయిష్కీలపై నిరాయుధీకరణకై ఇతర చర్యలు తీసుకోవడతాయనే ఆశాభావాన్ని కలిగించింది

ఆనందదాయకమయిన అలజ్యాన్ని సాధించకముందే అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ క్రూరంగా హత్యచేయబడ్డాడు దారుణమైన ఈ నేరానికి సోవియట్ ప్రజలు ఎంతగానో చింతించారు అమెరికాలోని రంగు వివక్షతా సరులపైన, పాసిస్టులపైన అగ్రహం చెందారు అమెరికా ప్రజలతో బాటు విచారపడడం మాత్రమేగాక వివాదాస్పదమైన విషయాలను పరిష్కరించుకొనడానికి అధ్యక్షుడు కెన్నెడీవలెనే కొత్త అమెరికా అధ్యక్షుడు కూడా కృషిచేయగలరనే ఆశాభావాన్ని సోవియట్ నాయకులు వ్యక్తపరిచారు.

ఈ సంవత్సరం కెన్నెడీ జీవితకాలంలో అమెరికా అధ్యక్షునికి సోవియట్ ప్రభుత్వానికి మధ్య సరాసరి టెలిఫోను సంబంధాలను నెలకొల్పడం చాల ప్రధానమయిన ఘటన ఆపోహలకు లోనయి ప్రపంచాన్ని అణుయుద్ధంలోనికి దింపకుండా నిరోధించేందుకై ఈ సరాసరి సంబంధాలు తోడ్పడుతాయి

1963 లో శాంతియుత సహజీవనానికి కొత్త ప్రాముఖ్యత లభించింది ఆర్థికరంగంలో శాంతియుతంగా పోటీపడాలన్న అంశం సోవియట్ విదేశాంగ విధానంలో మూలస్థంభంగా నెలకొన్నది కమ్యూనిజం అంటే సోవియట్ అధికారమూ దేశాన్ని విద్యుద్శక్తి పరంచేయడం అన్న ప్రఖ్యాత లెనిన్ ప్రవచనాన్ని ఈనాడు కమ్యూనిజం అంటే సోవియట్ అధికారము దేశాన్ని విద్యుద్శక్తి పరంచేయడం ఆర్థికవిధానాన్ని రచయినికంచేయడం అనే విస్తృత అర్థాన్ని ఇస్తున్నారు

ఈమధ్య ఒక సంపాదకీయంలో 'ప్రావదా' వ్రాసినట్లు కమ్యూనిజం విజయానికై జరిగే ప్రధాన పోరాటరంగంగా ఆర్థికాభివృద్ధికి ఈనాడు సోవియట్ యూనియన్ భావిస్తున్నది

సదాంబరాన్ని విమర్శించుతూ ప్రావ్దా ఇలా వ్రాస్తున్నది

పెద్ద పెద్ద పదజాలాన్ని ఉపయోగించడంలో విప్లవశక్తిని వృథాపరచుటకే ఈ మాటల మధ్య ప్రజలు ఏ కార్యక్రమం లేకుండా వుండిపోరాదు '

సోవియట్ పౌరుల లౌకిక సాంస్కృతిక అభివృద్ధికై సమృద్ధిని సాధించేందుకు జాతీయ ఆర్థిక విధానంలో రసాయనికాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సోవియట్‌యూనియన్ నిర్ణయించుకున్నది.

ప్రజల జీవన స్థాయిని బాగా పెంపొందింపచేయాలని సోవియట్ యూనియన్ తలబడుతున్నవి వచ్చే ఏడు సంవత్సరాలలోను రసాయనిక పరిశ్రమపై 42 0000 లక్షల రూబుల్ (22 000 కోట్ల రూపాయలు) ఖర్చుపెట్టాలని సోవియట్ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రజల అవసరాలను తీర్చడానికై ప్రత్యక్ష సంబంధంగల పరిశ్రమలపై అధిక పెద్ద మొత్తం మన ప్రభుత్వం కేటా

(మిగతా 3 వ పేజీలో)

టర్కీపై సైప్రెస్ తీవ్ర విమర్శ

ఐరాస భద్రతా సంఘంలో

బరాస, డిసెంబరు 28

యుద్ధ నావలను చూపి బెదరించే 18 వ శాతాబ్దపు విధానాన్ని టర్కీ అవలంబిస్తుందని బారాస భద్రతాసంఘం సమావేశంలో సైప్రెస్ ముఖ్య ప్రతినిధి రోవిస్ తీవ్రంగా విమర్శించాడు

సైప్రెస్‌లో కాల్పుల విరమణ అమలు జరిగేందుకు తగువర్యలు తీసుకోవలసిందిగా భద్రతా సంఘాన్ని సైప్రెస్ ప్రతినిధి కోరాడు.

తీరానికి 25 మైళ్ళ దూరంలో యుద్ధనావలు కనిపించాయని అవి సైప్రెస్ దిక్కుగా వస్తున్నాయని విదేశాంగమంత్రి తనకు ఫోనులో చెప్పారని ఆ తరువాత ఆ నావలు సైప్రెస్ దిక్కుగా రావటలేదనీ తరువాత సమాచారం తెలుపుతుందని ఆ ప్రతినిధి తెలియచేశాడు

భద్రతాసంఘం సమావేశమవ్వాలని సైప్రెస్ చేసిన డిమాండ్‌వల్లనే ఈ మార్పు వచ్చిందా అని ఆ ప్రతినిధి ప్రశ్నించాడు.

సైప్రస్ వైపుగా టర్కీనావలు ముందుకు పోతున్నాయని వచ్చిన వార్తలను టర్కీ ప్రభుత్వం నిస్పష్టంగా ఖండించిందని టర్కీ ప్రతినిధి అడ్మామికరల్ అన్నారు

సైప్రెస్‌లో టర్కీవారిపై జరిపిన దారుణ హత్యాకాండను కప్పివేసేందుకై సైప్రెస్ ప్రతినిధి ఆరోపణలను సృష్టిస్తున్నట్లు అయన అన్నారు.

సైప్రెస్ రాజ్యాంగం మార్పుకు డిమాండ్

మకారియోస్ ప్రకటన

నికోషియా డిసెంబరు 29

బ్రిటిష్ కామన్‌వెల్త్ వ్యవహారాల మంత్రి డంకన్ శాండీస్‌తో తాను ఇంకా చర్చలు జరుపుకొనని సైప్రెస్ అధ్యక్షుడు మకారియోస్ గతరాత్రి అన్నారు

ఇంతకుముందు మకారియోస్‌తోను, సైప్రస్ ఉపాధ్యక్షుడు కుచుక్‌తోను డంకన్ శాండీస్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. శాంతి పునఃస్థాపించడానికి బ్రిటన్ ఎంతమేరకు చేయగలదో పరిశీలిస్తానని శాండీస్ పత్రికా విలేకరులతో అన్నారు.

ఎంతకాలంవరకు అయన ఇక్కడఉంటాడో చెప్పటానికి నిరాకరించాడు

సైప్రస్‌లో జరిగిన సంఘర్షణల ఫలితంగా రాజ్యాంగాన్ని మార్చవలసిన అవసరం ఉందని అధ్యక్షుడు మకారియోస్ ఒక ప్రకటనలో తెలియచేశాడు.

గ్రీకు వార్తాపత్రికలు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ అభిప్రాయాన్ని వ్యక్తపరచాడు.

రాజ్యాంగం విషయమై టర్కీవారితో వెంటనే సంప్రదింపులు జరిపేదీలేనిదీ ఇంకా నిర్ణయించుకోలేకపోయానని మకారియోస్ అన్నాడు.

వచ్చే కొద్దిరోజులలో దేశంలో ప్రశాంతత ఏర్పడుతుందని ఇరుపక్షాలకుచెందినవారు నికులను ఉపసంహరించుకు టారని ఆయన అన్నాడు.

టర్కీవారిని సామూహికంగా హత్యగావించాలన్నగ్రీకులున్నదూకలలోనైనా ఆమకోలేదని, టర్కీవారు తమపై అవిశ్వాసం ఎందుకుచూపుతున్నారో తనకర్థంకావటంలేదని ఆయన అన్నాడు టర్కీవారి దాడులవల్ల గ్రీకులెన్నో బాధలను అనుభవించారనికూడ ఆయనతెలియచేశాడు

సోవియట్ యూనియన్ ఐక్యఅరబ్ రిపబ్లికులు సహాయం చేయటానికై తమ సంబంధాలను తెలిపాయా అన్న ప్రశ్నకు సైప్రెస్‌లో జరుగుతున్న పుటనలకు వారు శ్రద్ధ చూపుతున్నారని మకారియోస్ సమాధానమిచ్చాడు

ఏమైనా ప్రత్యేక ప్రతిపాదనలు ఆ దేశాలు చేసాయా అన్న ప్రశ్నకు ఆయన ఏమీ సమాధానమివ్వలేదు

శ్రీనగర్‌లో కల్లోల పరిస్థితులవల్ల కర్ఫ్యూ విధింపు

మహమ్మదు ప్రవక్తశిరోజం అపహృతమైనందుకు ఉద్రిక్తులైన జనసమూహాన్ని చెదరగొట్టడానికై తుపాకి కాల్పులు; బాష్పవాయు ప్రయోగం

శ్రీనగర్ డిసెంబరు 28

హజ్రత్‌బల్ మసీదు నుండి మహమ్మద్ ప్రవక్త పవిత్ర శిరోజం దొంగిలింప బడినందువల్ల ఆ వేకపరులైన ప్రజాసమూహం నగరంలోకల్లా అలంకార ప్రాయమైన రెసిడెన్సీరోడ్ ప్రాంతంలో కొంతభాగాన్ని అగ్నికాహుతి చేసిన ఫలితంగా ఈ సాయంత్రం నుంచి శ్రీనగర్ అంతటా పధ్నాలుగు గంటలపాటు కర్ఫ్యూ విధించబడింది

కర్ఫ్యూ ఈ సాయంత్రం 7 గంటలనుండి అమలులోకి వస్తుంది

ఉద్రిక్తులైన ప్రజాసమూహాన్ని చెదరగొట్టే నిమిత్తం పోలీసులు పెక్కుహార్లు గాలిలోకి తుపాకులు పేల్చడం బాష్పవాయువు ప్రయోగించడం జరిగింది ఈ సందర్భంగా ముగ్గురో నలుగురో గాయపడ్డట్టు ఆనధికార వార్తలు తెల్పుతున్నాయి

ఈ సాయంత్రం జనసమూహం పోలీసులపై రాళ్ళు విసరడం ప్రారంభించారని అనేకమంది పోలీస్ అధికారులు పోలీసులు కూడా గాయపడ్డట్టుధావింప బడుతోంది

సాయంత్రానికల్లా జనసమూహాలు ఎటువారటు వెళ్ళిపోయినప్పటికీ, నగర మంతటా పర్యటి ఉద్రిక్తంగానే ఉంది

ప్రభుత్వ సెక్రెటేరియట్ బ్యాంకులు టెలిగ్రాఫ్, టెలిఫోన్ కార్యాలయాలు తదితర ప్రభుత్వసంస్థలభవనాలవద్ద పాయుధపోలీసులు జమ్ము-కాశ్మీర్ సైనిక దళాలు కాపలా ఉంటున్నాయి

నగరంలో అక్కడక్కడా విధ్వంసకాండలు మత సంబంధమైన వినూత్నాలిస్తూ ఇళ్ళు తగులబడుతూనే వున్నాయి

అంతకుముందు ఈ ప్రజా సమూహం చేరినచోట, పాకిస్తాన్ అనుకూల పొలిటికల్ కాన్ఫరెన్సు నాయకులు మౌల్వీ ఫరూక్ మీర్వాజ్ మొహయుద్దీన్‌కారాలు ప్రసంగించారు

దుఃఖితులైన ఈ ప్రజా సమూహం మోటారు కార్లకు అగ్నిహావకదళం కార్లకు నిప్పంటించడం వల్ల సాయుధ సైనికులను రప్పించవలసివచ్చింది దుకాణాలు, మోటారు కార్ల విక్రయ ప్రదర్శనశాలలు రెండు సినిమా హాళ్ళు ఆ ప్రాంతంలో గల ఒక పోలీసు స్టేషన్‌లో ఒకభాగం అగ్నికాహుతిఅయ్యాయి

ఉద్రిక్త ప్రజా సమూహాన్ని నిలవరించడానికై పోలీసులు ఎక్కువ భాగం ఆకాశంలోకి తుపాకులు పేల్చారు

సినిమాహాలు విధ్వంసం

రెసిడెన్సీ రోడ్‌లోవున్న సినిమాహాలును నిప్పంటించగా దానిని అర్పడానికై వచ్చిన అగ్నిహావకదళ సిబ్బందిపై ప్రజాసమూహం విరుచుకుపడి ఒక ఫైర్ ఇంజన్‌కు కూడా నిప్పంటించారు

శోక పరితప్తులైన దాదాపు లక్షమంది ముస్లిం ప్రజలు అంతకుముందు లాల్‌చౌక్ వద్ద గుమిగూడారు అటుపిమ్మట వారంతా చిన్న చిన్న సమూహాలుగా చీలిపోయి వివిధప్రాంతాలకు ఉరేగింపుగా వెళ్ళారు

నేషనల్ కాన్ఫరెన్స్ ప్రధాన కార్యదర్శి బక్షీ అబుల్ రషీద్ ఈ సమూహంలో ఉన్నప్పుడు ఎంపడం ప్రారంభించడంతో ఆందోళనకార్యక్రమం ప్రారంభమైనట్టు తెలుస్తోంది ఉద్రిక్తులైవున్న జనసమూహంలో కొందరు శ్రీ రషీద్ కారుకు నిప్పంటించి తగులబెట్టారు ప్రభుత్వ యాజమాన్యంక్రిందగల ఒక హోటల్‌పై రాళ్లుచేసి అటుపిమ్మట సినిమా హాలుకు నిప్పంటించారు

అయితే అత్యధిక సంఖ్యాక ప్రజలు, పాకిస్తాన్ అనుకూల పొలిటికల్ కాన్ఫరెన్సు నాయకుడు శ్రీ మొహయుద్దీన్‌కూడా జమ్మూ మసీదు వద్ద ఏర్పాటుచేసిన సభవైపు ప్రశాంతంగా వెళ్లిపోయారు

ఇదిలావుండగా నగరంలో జరిగిన హర్తాల్ వల్ల శ్రీనగర్‌లో పౌరజీవితమంతా స్తంభించిపోయింది

కాశ్మీర్ ప్రధాని ప్రకటన

ప్రవక్త మహమ్మద్ పవిత్ర శిరోజాన్ని కనుగొనడానికి ఏ వ్యక్తియైనా కృషిచేసినా లేదా సహాయంచేసినాఅవ్యక్తికింకరూపాయల బహుమానం ఇవ్వబడుతుందని కాశ్మీర్ ప్రధాని శ్రీ సంయుద్దీన్ నేడొక ప్రకటన చేశారు.

అదృశ్యమైన ఈ శిరోజాన్ని పట్టుకోడానికి తగు కానీ ఇచ్చే వ్యక్తికి ఏటా బదువందల రూపాయలవంతున జీవితాంతంవరకు ఇవ్వబడుతుందనికూడా ముఖ్యమంత్రి ప్రకటించారు

శ్రీనగర్‌లో సంపూర్ణ హర్తాల్

పవిత్రమైన ఈ శిరోజం అదృశ్యంకావడంతో శ్రీనగర్‌లో రెండవనాడుకూడా సంపూర్ణ హర్తాల్ జరిగింది

తీవ్రంగావున్న చలిని లెక్కచేయకుండా

(మిగతా 3 వ పేజీలో)

బ్యాంకులను తక్షణం జాతీయం చేయాలి

మహారాష్ట్ర, అస్సాం కాంగ్రెస్ కమిటీల డిమాండ్

బొంబాయి డిసెంబరు 28

బ్యాంకులను జాతీయం చేయాలని, జీవితావసర వస్తువులలోను విగుమతి, దిగుమతి వాణిజ్యంలోను ప్రభుత్వ వ్యాపారాన్ని ప్రవేశపెట్టాలని, వాడకంవస్తువులను ఉత్పత్తిచేసే పరిశ్రమలను సహకార పద్ధతిలో వ్యవస్థీకరించడం చేయాలని మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి నేడిక్కడ జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించింది

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వినాయక్‌రావు పాటిల్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

కేంద్ర రక్షణ మంత్రి శ్రీ చవాన్, ముఖ్యమంత్రి శ్రీ వి ఏ నాయక్ ఆర్థిక మంత్రి శ్రీ ఎస్ జి బార్వే ప్రత్యేక ఆహ్వానితులుగా ఈ సమావేశానికి హాజరయ్యారు.

భువనేశ్వర్ కాంగ్రెసు మహాసభలో చర్చించుతున్న ఎ ఐ సి సి ముసాయిదా సోషలిజం - ప్రజాస్వామ్యంపై చాల దీర్ఘంగా చర్చించిన పిదప కాంగ్రెసు భవిష్యత్ విధానాలను, కార్యక్రమాలను ఈ రెండు భావాల ప్రాతిపదికగానే జరగాలనే అభిప్రాయాన్ని ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం వెలిబుచ్చుతూంది.

అయితే నిర్దిష్టత, తక్షణావసరాన్ని నొక్కి చెప్పవలసిన దృష్ట్యా ఆ తీర్మానంలో కొన్ని అంశాలను పొందుపరచాలని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గం సూచించింది.

పెరుగుతున్న ఆర్థిక అంతరాలను తగ్గించేందుకు, ప్రస్తుత ఆర్థిక విధానంలో నిలదొక్కుకుంటున్న గుత్తాధికార రూపాలను అణచివేసేందుకు బ్యాంకులను జాతీయం చేయాలనీ, నిత్యావసర వస్తువులలోను, ఎగుమతి దిగుమతి వాణిజ్యంలోను ప్రభుత్వ వ్యాపారాన్ని ప్రవేశపెట్టాలని, వాడకమ వస్తువులను ఉత్పత్తిచేసే పరిశ్రమలను సహకార పద్ధతిలో వ్యవస్థీకరించడం జరగాలి అని ఆ తీర్మానం స్పష్టం చేసింది

దళలువారీ కార్యక్రమాన్ని రూపొందించుకోవాలని ఆ విధంగా కనీస ప్రణాళికాంతాన్ని క్లుప్తజాతీయ కనిష్ట జీవన ప్రమాణాన్ని సాధించగలమని కూడ కార్యవర్గం తీర్మానించింది

అందుచేత సాంఘికంగా ఆర్థికంగా అణగారిన ప్రజలకు వెనుకబడిన ప్రజలకు భౌతికంగా, మానసికంగా దుర్బలులైనవారికి ప్రథమ ప్రతిపత్తినివ్వాలని ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సూచించింది దేశంలో దృఢకాయులైన పౌరులను గుర్తించి, పనిచేసేహక్కును అమలుపరచాలనికూడ తీర్మానం డిమాండ్ చేసింది

ఆ తీర్మానంలో ఇంకా ఇలా ఉంది:

వ్యవసాయ ఉత్పత్తిని పెంచేందుకు, వ్యవసాయ ఆర్థిక విధానాన్ని పటిష్టం చేసేందుకుగాను వ్యవసాయ ఉత్పత్తులకు న్యాయమైన దర ఉండాలని ఉత్పత్తిదారులకు పరవతి సౌకర్యాలను విస్తృతంగా కలిందాలని ముఖ్యంగా జాతీయ స్థాయిలో వ్యవసాయ ఆర్థిక కార్పొరేషన్‌ను స్థాపించుట ద్వారా దీర్ఘకాలిక అవసరాలను తీర్చాలని కార్యవర్గం కోరింది.

ప్రతిఒక్క బిడ్డకు ఆ కుటుంబ పరిస్థితులనుబట్టి విద్యానడుపాయాలను కల్గించాలని, సంవత్సరాదాయం రూ 1200 లకు మించని

(మిగతా 3 వ పేజీలో)

ద. వియత్నాంలో ఫ్రెంచివారికి పట్టినగతే అమెరికాకు కూడా పట్టగలదు: సోవియట్ ప్రధాని కృశ్చేవ్ హెచ్చరిక

మాస్కో డిసెంబరు 28

దక్షిణ ఎయత్నామ్‌లో ఫ్రెంచివారికి పట్టినగతే అమెరికా వారికి కూడ ఎట్టుతుందని అయితే ఎంతకాలంలో ఇది జరుగుతుందీ తనకు తెలియదని సోవియట్ ప్రధాని కృశ్చేవ్ సోవియట్ ఆల్జీరియా మధ్య సహకార ఒప్పందంపై సంకేతాలు జరిగిన సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు

ఈ ఒప్పందంక్రింద ఆల్జీరియా వ్యవసాయానికి పరిశ్రమల నిర్మాణానికి సాంకేతిక శిక్షణకు భూగర్భపరిశోధనకు సోవియట్ యూనియన్ సహాయం చేస్తుంది.

ఫ్రాన్సుకు వ్యతిరేకంగా ఆల్జీరియా వియత్‌నామ్ ప్రజలు సాగించిన పోరాటాలను కృశ్చేవ్ పోలుస్తూ ఫ్రెంచివారిలాగానే అమెరికా వారుకూడ దక్షిణ వియత్‌నామ్ నుండి నిష్క్రమించే రోజు వస్తుందని ఆయన అన్నాడు.

ఆల్జీరియా ప్రతినిధివర్గ నాయకుడు మహమద్ లేవి దీనికి సమాధానమిస్తూ చైనా, యుగోస్లావియా, క్యూబాలకు తమ దేశానికి మధ్య కలహాలు పెట్టడానికి సామ్రాజ్యవాదులు సయా వలసవాదులు చేసే ప్రయత్నాలు విఫలమవుతాయని అటువంటి కుట్రలను ఆల్జీరియా తుదిముట్టించుబుందని అన్నాడు

ఫ్రాన్స్‌తో సహా అన్ని దేశాలతో శాంతియుత సహజీవనాన్ని శాంతిని ఆల్జీరియా కాంక్షిస్తున్నదని ఆయన అన్నాడు.

భువనేశ్వర్‌లో కాంగ్రెస్ మహాసభ

భువనేశ్వర్ డిసెంబరు 28

భారత జాతీయ కాంగ్రెస్ 68 వ మహాసభా సందర్భంలో బహిరంగ సమావేశం జనవరి 9 వ తేదీన జరుగుతుందని ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ బట్నాయక్ తెలియజేశారు.

ప్రధానమంత్రికి మనూభాయ్ షా బెదరింపు

తన శాఖలోని అంశాలను తొలగిస్తే మంత్రిగా ఉండడట?

న్యూఢిల్లీ డిసెంబరు 28

తన శాఖ అధ్వర్యంక్రింద ఉన్న ఏఅంశాలనయినా ప్రత్యేకించి జనుల జనపథ పరిశ్రమలను తొలగించే పక్షంలో తాను కేంద్ర మంత్రివర్గంలో ఉండజాలనని కేంద్ర అంతర్జాతీయ వ్యాపారశాఖ మంత్రి శ్రీ మనూభాయిషా ప్రధాన మంత్రికి చెప్పినట్లు తెలుస్తూవుంది.

మంత్రివర్గాన్ని పున

విశాలాంధ్ర

నాగార్జునసాగర్ ప్రాజెక్టు

డబ్బులేక అనుకున్నప్రకారం పని జరక్క, నాగార్జున సాగర్ ప్రాజెక్టు తొలిదశ నిర్మాణానికి ప్రస్తుతం ఆటంక మేర్పడనున్నట్టు ఆందోళనకరమైన వార్తలు వినవస్తున్నాయి

ఈ ఏడాది కేటాయించిన డబ్బంతా ఖర్చయిపోయి ఇప్పటికి తప్పుడే ప్రాజెక్టు కుడికాలువల పని ఆపవేసినట్లు తెలుస్తోంది ఇంకో నాలుగు రోజులు పోతే డాం పని కూడా ఆగిపోవచ్చుననీ, కాగా ఎడమ కాలవల పని మాత్రమే జరుగుతున్నదనీ వింటున్నాం

నవంబరు నుండి ఏప్రిల్ వరకూ పనులు బాగా జరగడానికి అనువైన సీజనవడం వల్ల, నిర్మాణానికి అసలు పనిజరగవలసిందే ఇప్పుడు

అటువంటిదల్లా డబ్బులేక మంచి సీజనులోనే పనిఆగిపోయే ప్రమాద మేర్పడింది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం తగుచర్య తీసికొనకపోతే పనికుంటుపడి, 1967 నాటికి నీళ్లు వదలడం అసాధ్యం కావచ్చు

ఏ దృక్కోణం నుండి చూచినా జాతీయ ప్రాముఖ్యంగల బృహత్ పథకం నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఇది పూర్తయితే 9 లక్షల ఎకరాలు సాగులోకి వస్తాయి

ఏటా ఆహార ధాన్యాల కోసం కోట్లకు కోట్లు కుమ్మరిస్తూ పరాయి దేశాలకు ఎగబడుతున్న మనం, ఇటువంటి ప్రాజెక్టుల నిర్మాణంపట్ల ఎంతో ప్రత్యేకశ్రద్ధవహించవలసివుంటుంది కాని, దురదృష్టవశాత్తూ కేంద్ర ప్రభుత్వం తొలినుంచీ ఈ ప్రాజెక్టు విషయంలో సవతిమాలు చూస్తూ ఏదో ఒక పేచీ పెడుతూనే వచ్చింది

ఇతర రాష్ట్రాల్లో తనకు తానై కేంద్రం హీరాకుడ్, భాక్రానంగల్ వంటిప్రాజెక్టుల్ని నిర్మించే బాధ్యత తీసుకున్నా మన నాగార్జునసాగర్ వంతు వచ్చేసరికి బరువంతా రాష్ట్ర ప్రభుత్వంమీదనే తోసివేసింది

శాస్త్రా- కూస్తా కాదు, నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి రు 140 కోట్లు కావాలి ఈ మొత్తం మింగుడుపడే మూడో ప్రణాళికలో ఏడేళ్లు పదికోట్లు చొప్పున రు 50 కోట్లు కేంద్రం అప్పుగా ఇస్తానంది ఏ యేటి కాయేడు ఎన్ని కొత్త పన్నులు వేసి ప్రజల్ని వేధిస్తున్నా ఏదో గారడీమోస్తరు, ఎప్పుడూలోటు బడ్జెటుతోనే నత మత మవుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ పదికోట్లూ తప్పనిసరిగా అప్పే ఖర్చుపెట్టలేకపోతోంది ఈ దుస్థితిని గురించి రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చెబుతూ వస్తున్నా ఇన్నాళ్లూ కేంద్రం పట్టించుకోలేదు

అందుకనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం దినమొక గండంగా నడుస్తోంది

ఇప్పుడిప్పుడు వస్తున్న వార్తలు చూస్తే ఈ విషయమై కేంద్రం పునరాలోచించే సూచనలు కానవస్తున్నాయి

నాగార్జునసాగర్ విషయంలో కేంద్ర బాధ్యతపై పునః పరిశీలన జరగగలదని ప్రధాని నెహ్రూ ముఖ్యమంత్రి సంజీవరెడ్డికి జాబు వ్రాసినట్లు ఒక వార్త.

మేజర్ ఇరిగేషన్, పవర్ ప్రాజెక్టులను నిర్మించే బాధ్యతను కేంద్రం వహించడమే మంచిదని ఆర్థిక మంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి బొంబాయిలో చెప్పినట్లు ఇంకో వార్త

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కిస్తున్న సాలీనా రుణాల మొత్తం పెంచే విషయం కేంద్రం ఆలోచిస్తోందని ఇరిగేషన్ మంత్రి డాక్టరు కె యల్ రావు అన్నట్లు మరోవార్త.

కనీసం, 'ఈ పునః పరిశీలనలో కేంద్రం సముచితనిర్ణయం తీసుకొని నాగార్జునసాగర్ వంటి పెద్ద పెద్ద ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యతను తానే చేబట్టి, సద్యః ఫలితం సమకూరేలా చూడటం దేశక్షేమానికెంతైనా అవసరమని హెచ్చరిస్తున్నాం

కమ్యూనిస్టుపార్టీ సరియైన విధానాలే బర్ద్వాన్ ఉపఎన్నిక విజయానికికారణం

ఓటర్లకు కమ్యూనిస్టుపార్టీ అభినందనలు

న్యూఢిల్లీ డిసెంబరు 28

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం డిశంబరు 20 న ఈ దిగువ ప్రకటన చేసింది

బెంగాల్ శాసనసభకు కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ వినయ్‌చౌధురిని పార్లమెంటుకు కమ్యూనిస్టులు బలపరచిన అభ్యర్థి శ్రీ ఎస్ ఎ చటర్జీని గెలిపించిన బర్ద్వాన్ పార్లమెంటు శాసనసభ నియోజకవర్గాల ప్రజలకు భారత కమ్యూనిస్టు పార్టీ తన హృదయపూర్వక అభినందనలను తెలుపుతూంది ఈ రెండు సీట్లు గతంలో కాంగ్రేసుకు చెందినవే.

ఈ విజయాలు కమ్యూనిస్టు పార్టీ జాతీయ ప్రజావిధానాల విజయాలు మన పార్టీమీదబడ్డి మితవాద అభివృద్ధినిరోధక శక్తులు సాగిస్తున్న బాదికి ఇది చెంపపెట్టు

కమ్యూనిస్టువ్యతిరేకతఅబద్ధాలతో ఉన్మాద ప్రసంగాలతో ఓటర్లను మోసగించటం అసాధ్యమయింది కమ్యూనిస్టుపార్టీ అవలంబించిన సరియైన విధానాలను దేశానికి ప్రజలకు మన పార్టీ చేసిన దేశభక్తియుత సేవను బర్ద్వాన్ ఓటర్లు ఆమోదించారు కాంగ్రెసు ఎత్తుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు బర్ద్వాన్‌ఓటర్లు సరియైన గుణపాఠం నేర్పారు

మనదేశంలో రైతాంగాన్ని కార్మికవర్గాన్ని ఇతర ప్రజాస్వామిక శక్తులను నేడెదుర్కొంటున్నకీలకసమస్యలపై కమ్యూనిస్టుపార్టీఇచ్చిన నినాదాలు చేస్తున్న డిమాండ్స్ యొక్క విజయాలే బర్ద్వాన్ విజయాలు

మణుగు ధాన్యం 10 నుండి 12 రూపాయలకే అమ్మవలసి వస్తున్న రైతాంగం కలకత్తాలో వినియోగదారులకు అందే నియ్యాలకి గరిష్ఠ పరిమితి లేకపోవటంతో అగ్రహ పూరితులయింది మధ్య దళారీలు, నియ్యం వ్యాపారస్థులు ప్రాహ చేస్తున్న లాభాలను చూచి రైతాంగం నిర్వేదపోయింది నిస్సహాయులుగా చూస్తూ ఉండవలసి వచ్చింది ఉత్పత్తిదారునికి సక్రమమైన ధర ఉండాలని ఆహారధాన్యాల వ్యాపారంలో లాభతృష్ణను అరికట్టాలని కమ్యూనిస్టుపార్టీ ఇచ్చిన నినాదాన్ని రైతాంగం ఉత్సాహపూర్వకంగా బలపరచింది

తమ జీవిత వర్షాలు మరింత దుర్భరమవటంతో ప్రజారోకం విజృంభిస్తోంది బోనస్ కుటుంబత్వం వ్యాయమైన ధరలను ప్రభుత్వం వెంటనే అమలు పరిచేందుకు బ్యాంకులను ఎగుమతి దిగుమతి వ్యాపారాన్ని జాతీయం చేయాలనే విధానాల కనుగుణంగా ప్రజా సమీకరణకు, ప్రజోద్యమాలకై కమ్యూనిస్టుపార్టీ ఇచ్చినపిలుపు తమ ఇబ్బందులను యీదేర్చగలదని ప్రజలు గుర్తించారు

ఇప్పటికి జైళ్లలో మగ్గుతున్న కమ్యూనిస్టు ఖైదీందరినీ తక్షణం విడుదలచేయాలని దేశవ్యాపితంగా కమ్యూనిస్టుపార్టీ లేవనెత్తిన డిమాండ్‌కు బర్ద్వాన్ ఓటర్లు తమ ఆమోదాన్ని తెల్పారు

కాంగ్రెసు లోపలా, వెలుపలా ఉన్న అభివృద్ధినిరోధకశక్తులకు వ్యతిరేకంగా పోరాడే ప్రజాస్వామ్యశక్తులన్నిటికి బర్ద్వాన్ విజయం గొప్ప నిశ్చాసాన్ని కలించింది సామాన్య ప్రజానీకం జీవితాభివృద్ధికై అనుసరించే విధానాలకు కూడా ఈ విజయం మహోత్సాహాన్ని కల్గించింది

పెద్దవాగుమీద వంతెన నిర్మాణం

హైద్రాబాద్ డిసెంబరు 28

కరీంనగర్‌జిల్లాలోని మెట్టుపల్లి నిజామాబాద్‌జిల్లాలోని ఆర్మూరుమధ్య పాలెంవద్దమీద (పెద్దవాగు) 8 లక్షల రూపాయల ఖర్చుతో వంతెన నిర్మించడానికి ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించిందని ప్రణాళిక మంత్రి శ్రీ చెన్నారెడ్డి నిన్న నిక్కడ చెప్పారు

ఆ రెండు జిల్లాలనుంచీ తెలుగువారు చాలమంది బొంబాయి వెళ్ళి అనేక వృత్తులు చేసుకొంటున్నారు మధ్యన గాలి మళ్ళి ఇంటికి రావాలంటే పెద్దవాగు వరదలు వర్షదుపుపోలేకనిస్తూంటాయి తన వాళ్ళని కలుసు కోవాలని బయలుదేరిన తెలుగువాళ్ళు అనేకమంది ఆ వరదలలో ప్రాణాలు పోగొట్టుకొన్నారు వరదలవున ఆలస్యమయిన కాలంలో బొంబాయి జేరలేక పుయోగాలు పోగొట్టుకొన్న వారనేకం

తెలుగు యువక సంఘం అధ్యక్షులు శ్రీ రాయ్‌మల్లి మంత్రిచెన్నారెడ్డికి ఈ విషయాలను విపరీచినప్పుడు ఆయన వంతెన నిర్మాణంగూర్చి ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని వివరించారు

మొరాకో ప్రభుత్వ విధానాలకు చౌ ఎన్ లై ప్రశంస

రాబట్, డిసెంబరు 28

మొరాకో ప్రభుత్వం అనుసరిస్తున్న శాంతి లక్ష్య విధానాలను చైనా ప్రధాని చౌ ఎన్ లై తన ప్రసంగంలో కొనియాడారు

సామ్రాజ్యవాదానికి వలస విధానానికి వ్యతిరేకంగా మొరాకో సాగిస్తున్న పోరాటాన్ని ఆయన అభినందించారు

తన గౌరవార్థం జరిగిన విందులో చౌ ఎన్ లై ప్రసంగిస్తూ ఇలా అన్నారు

చైనా మొరాకోదేశాలప్రజలు ఎల్లప్పుడూ పరస్పర సానుభూతితోనే మెలిగాయి జాతీయ స్వాతంత్ర్యంకొరకు స్వాతంత్ర్య పరిరక్షణకై సాగిన పోరాటాలలో ఒకరొకరు ఎరపరం బలపరచుకున్నారు అని చౌ ఎన్ లై అన్నారు

మొరాకోరాజు హస్సేన్ చైనా ప్రధాని చౌ-ఎన్-లై నేడు 90 నిమిషాలపాటు సంభాషణలు సాగించారు

ఈ సంభాషణంలో చైనా విదేశాంగ మంత్రి చెన్‌యీ కూడా పాల్గొన్నారు

ఉభయదేశాలకు సంబంధించిన రాజకీయ ఆర్థిక సమస్యలపై వీరు చర్చలు జరిపారు.

జాన్‌సన్, ఎర్‌హార్డు సంభాషణలు

జాన్సన్‌టౌన్ డిసెంబరు 28

పాక్ పశ్చిమ దేశాల మధ్య సంబంధాలపైన యూరప్ కామన్ మార్కెట్‌తో అమెరికా భవిష్యత్ సంబంధాలపైన సంభాషణలు జరిపేందుకు అమెరికా అధ్యక్షుడు జాన్‌సన్ పశ్చిమ జర్మనీ ప్రధాని ఎర్‌హార్డు నేడు బెర్లిన్‌రాంచ్‌కు వెళ్లారు

ఆస్టిన్‌కు దగ్గరలోనున్న విమానాశ్రయంలో వీరు దిగగానే వందలాది పెక్సాన్ పౌరులు వీరికి స్వాగతమిచ్చారు.

ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల నిధులు

లెక్కలుపంపమని శ్రీగుప్తాకు రాష్ట్ర కార్యదర్శి ఉత్తరం

లక్నో డిసెంబరు 28

గత సాధారణ ఎన్నికలలో వసూలుచేసిన చందాల వివరాలు ఖర్చుల వివరాల లెక్కలను ఎంపించమని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌కమిటీ కార్యదర్శి శ్రీ మోహన్‌లాల్ గౌతం మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎ బి గుప్తకు వ్రాసిన ఉత్తరంలో కోరారు

ఇప్పుడు లెక్కలన్నీ పూర్తి చేయవలసి ఉంటుంది శ్రీ గుప్తా తనవద్ద లెక్కలను యిస్తే తప్ప యిది పూర్తి చేయటం సాధ్యంకాదనీ శ్రీ గౌతం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు

సాధారణ ఎన్నికలలో అభ్యర్థిత్వానికి దరఖాస్తుపెట్టి ధరావత్తు కట్టినవారు తమ ధరావతు తిరిగి యివ్వమని అడుగుతున్నారనీ యీ మొత్తం సుమారు లక్ష రూపాయలు ఉంటుందని కూడా శ్రీ గౌతం తెలియ జేశారు

మధ్యప్రదేశ్ ప్రజా సోషలిస్టుపార్టీ నుండి రాజీనామాలు

రాయపూర్, డిసెంబరు 28

మధ్యప్రదేశ్ ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర సభ్యుడు శ్రీ కే బాగెల్ శాసన సభ్యుడు శ్రీ బ్రిజిలాల్‌వర్మ గార్లు ప్రజాసోషలిస్టుపార్టీ ప్రాథమిక సభ్యత్వానికి కూడా రాజీనామా యిచ్చారు.

ప్రస్తుత పరిస్థితులలో తాము పార్టీ సభ్యులుగా ఉండలేకపోతున్నామని తమ రాజీనామా పత్రాలలో తెలియజేశారు. అయితే భవిష్యత్తు కార్యక్రమాన్ని గురించి యింకా నిర్ణయించుకో లేదని కూడా చెప్పారు

రాష్ట్రాలలో కూడా అవినీతి నిఘా సంఘాలు

ఏర్పాటు కావాలని ముఖ్య మంత్రుల సమావేశంలో అంగీకారం

న్యూఢిల్లీ డిసెంబరు 28

ప్రభుత్వోద్యోగులలో లంచగొండితనం, అవినీతి నేరాలను అరికట్టడంకోసం నిఘా సంఘాన్ని ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని హర్షిస్తూ రాష్ట్రాలలో కూడా అలాంటి సంఘాలను యుక్తమైన మార్పులతో ఏర్పాటు చేయాలని నేడిక్కడ జరిగిన రాష్ట్రాల ముఖ్యమంత్రుల, హోంమంత్రుల సమావేశంలో అంగీకరించారు

కేంద్రహోంమంత్రి శ్రీ నందా సమావేశానికి అధ్యక్షత వహించారు

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పై పథకం గురించి సమగ్రంగా తెలుసుకోవాలని కొందరు ముఖ్యమంత్రులు కోరినందువల్ల ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది

ఈ సందర్భంగా అవినీతిని, లంచగొండితనాన్ని నిర్మూలించేందుకై శ్రీ నందా తీసుకొన్న చొరవను ముఖ్యమంత్రులూ, హోంమంత్రులూ ప్రశంసించారు

ప్రజాజీవితంలో ఉన్నతస్థాయిలో నమ్మకత్వతను నెలకొల్పడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఈ సమావేశానికి హాజరైన మంత్రులు అంగీకరించారు

సమైక్యతారాహిత్యాన్ని అవినీతిని విరుద్ధాపరిచేవిధంగా సాంఘిక వాతావరణాన్ని నెలకొల్పడానికి యిది సహకరిస్తుందని కూడ వారు అంగీకరించారు

అధికారుల అవినీతి సమస్యను ఎరిశీలించడానికి, శిక్షణాదర్శనలు తీసుకొనడానికి ఈ చర్యలను న్యాయశాస్త్రరీత్యానూ, ఇతరత్రా క్షుణ్ణంగా పరిశీలించడానికి పరిపాలనా ట్రిబ్యునల్స్‌ను నెలకొల్పే అవకాశాలను కనుగొనడానికి అమోదించారు

నేరంచేసిన ఉద్యోగులపై త్వరితగతిలో శిక్షణాదర్శనలు తీసుకొనడానికి క్రమశిక్షణా విధానాన్ని సులభతరం చేయకపోతే, కేంద్ర రాష్ట్ర నిఘాసంఘాలు తమ కర్తవ్యాన్ని నిర్వర్తించలేవని మంత్రులు భావించారు

పరిపాలనలో జాగు

పరిపాలన కార్యకలాపాల్లో విపరీతమైన జాగు ఉండడంవల్లనే అవినీతికి అవకాశాలు లభించాయని ముందు ఈ జాగును నిర్మూలిస్తే అవినీతికూడా తగ్గుతుందని మంత్రులు ఏకగ్రీవాభిప్రాయాన్ని వెలిబుచ్చారు ఈ కార్యక్రమాలను చురుకుగా కొనసాగించడానికి అవసరమైన చర్యలను తీసుకోవాలని నొక్కి చెప్పారు

అవినీతి పరిపాలనవల్ల ఉత్పన్నమైన ప్రజల సాధక బాధకాలను నివారించడానికి సరియైన యంత్రాంగాన్ని యేర్పాటుచేసే విషయంపై చర్చించారు.

పరిపాలనా సంస్కరణలకు కేంద్రం ప్రతిపాదించిన డిపార్టుమెంటు వివిధ రాష్ట్రాలలోని అనుభవాన్ని ప్రస్తుతం ఉన్న ఏర్పాట్లను క్షుణ్ణంగా అవగాహన చేసుకొని తాను నేకరించిన సమాచారంతో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా నిస్తుంది

ఈ వ్యవహారంలో ఒక విధమైన స్థాయిని గానీ లేదా ఏర్పాట్లు చేయడానికి అవకాశం లేదని దీనికి ఎక్కువగా ప్రమోగాలను జరపాలని మంత్రులు భావించారు.

అనధికార సంస్థల పాత్ర

ప్రజల సాధక బాధకాలను నివారించడంలో అనధికార సంస్థల పోత్సాటుకు ప్రత్యేక ప్రాముఖ్యం వుందని శ్రీ నందా అన్నారు ఈ సంస్థలు ప్రజలలో ఆత్మ విశ్వాసాన్ని బాధ్యతను పెంపొందిస్తాయనీ ప్రజలను చైతన్యవంతులను చేయడానికి సాధనాలుగా ఉపకరిస్తాయని ఆయన చెప్పారు.

ప్రావిడెంటు ఫండు సమస్యపై హోటల్ పనివారికన్యాయం

శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణగారి ప్రకటన

హైద్రాబాద్ డిసెంబరు 28

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ ఈ విధంగా ప్రకటిస్తున్నారు

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం హోటల్ పనివారికి ఎర్పరించిన కనీస వేతనాలలో భాగంగా యజమానులు తక్కువ వేలకు పనివారికిస్తున్న ఆహారమూ వసతి విలువలకు ప్రావిడెంటు ఫండ్‌ను వసూలు చేయనక్కర లేదని ప్రావిడెంట్ ఫండ్ కమీషనరు (న్యూఢిల్లీ) వివరించినట్లు తెలుస్తూంది హోటల్ ఎసిరికి కనీసవేతనాలను నిర్ణయించినప్పుడే యజమానులు పనివారికిచ్చే తిండికి బదులు ఏరేట్లు వసూలు చెయ్యాలో కూడా ప్రభుత్వం నిర్ణయించింది అనిర్ణయం ప్రకారం యజమాని ఇచ్చే బసనూ, ఆహారాన్నీ తీసుకొనే పనివారి నుంచి, వాటి రేటును మినహాయించేసే మిగిలిన సొమ్మును యజమానులు ఇస్తున్నారు

కొందరు యజమానులు తిండి, బసలకు గాను తాము మినహాయించుకొన్న సొమ్ము గాక మిగిలినదానికే ప్రావిడెంటుఫండ్ వసూలు చేస్తున్నారు ఈ విషయాన్ని ప్రాంతీయ ప్రా ఫండ్ కమీషనరుకు విన్నవించి, ఆయన కేంద్రాన్ని ఎవరణకోసం అడిగారు వారు యజమానుల కనుకూలంగా తీర్పు ఇచ్చారు ఇది అన్యాయం

ప్రావిడెంట్‌ఫండ్ నిబంధన 29 వ దానిలో ఆహారధాన్యాన్ని చౌకరేటుకు అందించినప్పుడు దాని విలువను కూడా కలుపుకొనే ప్రావిడెంట్ ఫండ్ వసూలుచేయాలని విస్పష్టంగా వుంది.

'హోటలు పనివారికి ప్రభుత్వం నిర్ణయించిన కనీసవేతనాలు చాలా తక్కువగా ఉన్నాయి అందుచేతనే వారికి యజమానులు చౌకరేటున బసా భోజనమూ సమకూర్చాలనే సమస్య వచ్చింది పనివానికి యజమాని ఇచ్చే బసకూ భోజనానికీ 'రేటు' నిర్ణయం చేశారు పనివాడు వానిని తీసుకోనేట్లయితే, వాని ధరను మినహాయించుకొనే మిగిలింది ఇస్తారు ఆ ఆహారం - బసతీసుకోవడం, తీసుకోకపోవడం పనివారి యిష్టం అన్నారు

అందుచేత పనివారికిచ్చే ఆహారం, బసల రేటుకు ప్రావిడెంటుఫండు వసూలుచేయనక్కర్లేదనడం అనిబంధన వుద్దేశానికే వ్యతిరేకం

రెండోది వుద్యోగ విరమణ కాలంలో పనివారికి లభించవలసిన సౌకర్యాలు తగ్గిపోతాయికూడా

అందుచేత ప్రా ఫండ్‌కాలు చేసినతీర్పు పొరపాటును వెంటనే సరిదిద్దుకొని రాష్ట్రంలోని హోటల్ పనివారికిస్తున్న కనీస వేతనాల మొత్తం నుంచి వారిప్రావిడెంట్‌ఫండు వసూలు చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను,

కేంద్ర ప్రభుత్వపు ప్రా. ఫండ్‌కాలు చేసిన ఈ అన్యాయానికి వ్యతిరేకంగా రాష్ట్రమంతటా హోటల్ పనివారు ఆందోళన చేయాలిసిందిగా కోరుతున్నాను"

వ్యాపార నిర్వహణలో సర్దుబాటు ఆవశ్యకత

శ్రీ అశోకమెహతా ప్రసంగం

బొంబాయి డిసెంబరు 28

వ్యాపారసంస్థల నిర్వహణలో సర్దుబాటు వైఖరిని అవలంబించవలసినదిగా వ్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ అశోక మెహతా నేడు సూచించారు సాంఘిక మార్పులు ఆర్థికాభివృద్ధి వగైరాలవలన ఇది అవసరమని ఆయన వాదించారు

భారత రసాయనిక ఉత్పత్తిదారులసంఘం రజతోత్సవానికి ప్రారంభోత్సవంచేస్తూ నేటి పరిస్థితుల్లో వైరుధ్యాలను పెంచనందువలన ప్రయోజనంలేదని శ్రీ మెహతాఅన్నారు

భారతదేశం ప్రయివేటురంగం ప్రభుత్వ రంగం విస్తరించవలసివున్నదని అని ఆయన అన్నారు

పెద్ద పరిశ్రమలతో అనుబంధంగా చిన్న పరిశ్రమను అభివృద్ధి చేయాలి ఇటువంటి అనుబంధ చిన్న పరిశ్రమలు ఎంతగా అభివృద్ధి చెందితే పెట్టుబడికి సామాజిక అభివృద్ధికి వీలుగా సులువుగా వుంటుంది

రసాయినికాల వంటి పరిశ్రమలోని సాంకేతిక పరిజ్ఞానం చాల అవసరమే అయినప్పటికి వాటిపైనే పూర్తిగా ఆధారపడడం సంచికాదని ఆయన అన్నారు మన దేశంలోని ముడిపదార్థాల ఉపయోగానికై కృషిచేయాలి పరిశ్రమలు సహకార పద్ధతిపై ఎరిశోధనకు సదుపాయాలు కూడా వుండాలి పారిశ్రామికాభివృద్ధితో రసాయనిక పరిశ్రమకు చాల ప్రాధాన్యత వున్నది

దేశంలో ఇప్పుడు రసాయనికాల ఉత్పత్తికి దిగుమతుల బిల్లు సంవత్సరానికి రు 100కోట్ల వరకు వున్నది విదేశ వనరులపై ఆధారపడి మన పరిశ్రమను అభివృద్ధిపరచుకొన జాలమన్నారు

అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ జె హెచ్ దోషి తమ ప్రసంగంలో పరిశ్రమకు చెందిన వివరాలను తెలియజేశారు

అభివృద్ధి చెందిన దేశంలో రసాయనిక పరిశ్రమలో పెట్టుబడిపై రెండునుండి బదువంతు వరకు ఉత్పత్తి వుంటూ వుంటుంది కాని మన దేశంలో ఇది చాల తక్కువ ఉత్పత్తి ఖర్చులు ఎక్కువ అని శ్రీ దోషి అన్నారు

ప్రాథమిక రసాయనికాల ఉత్పత్తిని ఇక ఏమాత్రం జాగులేకుండా ప్రారంభించవలసిన అవసరాన్ని శ్రీ దోషి నొక్కి చెప్పారు దీనిని ప్రయివేటు రంగంలోగాని ప్రభుత్వ రంగంలోగాని సాధ్యమయినంతవరకు రెండు రంగాలలోను ప్రారంభించవచ్చు

ఈ మహాసభ సందర్భంగా ఒక గోష్ఠిని ఏర్పరిచారు ఆ గోష్ఠిలో రసాయనిక ఉత్పత్తికి అధికంగా జరుగుతున్న ఖర్చు సమస్యను చర్చించారు

పరిశ్రమ అభివృద్ధికి తగినన్ని విశాల ప్రోత్సాహాలిస్తామని మహారాష్ట్రముఖ్యమంత్రి శ్రీ యస్. కె మంజేకర్ గోష్ఠిలో ప్రసంగించుతూ అన్నారు.

విద్యాప్రమాణాలకై కృషి

అఖిలభారత విజ్ఞానశాస్త్ర అధ్యాపకుల సభలో శ్రీ ఠకర్ ప్రసంగం

అహమ్మదాబాద్ డిసెంబరు 28

దేశంలోని కళాశాలలోను పాఠశాలలోను విద్యా ప్రమాణాన్ని పెంపొందించడానికి తీవ్రంగా కృషిచేయ వలసినదిగా దేశంలోని విద్యా శాస్త్ర సంస్థలకు వ్రణాళికా సంఘ సభ్యుడు శ్రీ యం యస్ ఠకర్ విజ్ఞప్తి చేశారు

అఖిలభారత శాస్త్ర ఉపాధ్యాయుల అసోషియేషన్ అష్టమ వార్షిక సమావేశంలో ఆయన ప్రారంభోపన్యాసం చేశారు సమావేశం మూడు రోజులపాటు జరగనుంది. దేశంలో నలుమూలలనుండి ప్రతినిధులు వచ్చారు.

అసోసియేషన్ అధ్యక్షుడు డా ఏ. సి జోషి ఆనారోగ్య కారణాలవలన సమావేశానికి రాలేదు అందువలన శ్రీ పి యల్ శ్రీ మాలి అధ్యక్షోపన్యాసాన్ని చదివారు.

ప్ర. సో. పార్టీ కార్యవర్గ సమావేశం

శ్రీ అశోకమెహతా సమస్యపై చర్చ

బొంబాయి డిసెంబరు 28

వ్రణాళికా సంఘ ఉపాధ్యక్ష పదవిని, బరాస భారత ప్రతినిధివర్గ సభ్యత్వాన్ని, శ్రీ అశోక మెహతా ఆమోదించడంవలన ఉత్పన్నమయిన సమస్యలను చర్చించడానికి ప్రజా సోషలిస్టుపార్టీ జాతీయ కార్యవర్గం నేడిక్కడ సమావేశమయింది.

సమావేశం మూడు రోజులు జరుగుతుంది

ప్రతిపక్షాల ఐక్య కార్యాచరణ

ఆవశ్యకతపై శ్రీ లోహియా

కలకత్తా డిశంబరు 28

దారిద్ర్యం దోపిడీ అధికధరలు కులతతం భాషాసమస్య, విదేశాంగ వ్యవహారాలు మొదలైన సమస్యలపై ప్రతిపక్షాలు ఐక్య కార్యాచరణకు పూనుకోవాలని సోషల్సిస్టు నాయకుడు శ్రీ రామ మనోహర్ లోహియా నేడిక్కడ విజ్ఞప్తి చేశారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అంగీకరించిన సమస్యలపైనే ఐక్య కార్యాచరణ జరగాలని చెప్పారు

సోషలిస్టుపార్టీ 7 వ జాతీయ మహాసభలో ప్రసంగిస్తూ దేశంలో ఇప్పటివరకూ జరిగిన ఎన్నికలను తీసుకుంటే కాంగ్రెసుకు ఓటర్లలో సగంకంటే హెచ్చుబలం లేదని ఇది జాతీయ ప్రభుత్వంగా వ్యవహరించడం సిగ్గుచేటని ఆయన చెప్పారు—

ఈ ప్రభుత్వాన్ని ఓడించి ఇతర ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే సాధనాన్ని కనిపెట్టడం క్లిష్టమైనదని దానికి విధానాలలో ఉన్నత లక్ష్యాలు ఉండాలనీ ఆయన చెప్పారు

ప్రభుత్వంపై తెచ్చిన విశ్వాసరాహిత్య తీర్మానం విషయంలో ప్రతిపక్షాలలో పాక్షిక సమన్వయం గోదరించిందని తరువాత ప్రణాళికలపై జరిగిన చర్చలలో ఇది మృగ్యమైందని, ఒక సమస్యపై ప్రభుత్వాన్ని విమర్శించిన ప్రతిపక్షం వేరొక సమస్యపై ప్రభుత్వాన్ని బలపర్చుతూవుందని ఆయన అన్నారు

ఎన్నికలలో కాంగ్రెసును ఓడించే లక్ష్యంతో ఇతర ప్రతిపక్షాలతో సోషలిస్టుపార్టీ పొత్తు కుదుర్చుకోవాలని ఆయన చెప్పారు

నాగభూమి శాసనసభ ఎన్నికలు

14 మంది పోటీలేకుండా ఎన్నుకోబడే అవకాశం

కోహిమా డిసెంబరు 28

కోహిమా మోకుల్‌చుంగ్ జిల్లాలలోని 14 శాసనసభా స్థానాలకు ఒక్కొక్క అభ్యర్థి మినహా ఎవరూ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనందున ఆ పద్నాలుగు అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నుకోబడవచ్చు. నాగభూమి శాసనసభ ఎన్నికలలో నామినేషన్లు వేసే గడువు పూర్తి అయ్యింది.

మదురైలో అధిక ధరలకు వ్యతిరేకంగా పెద్ద ప్రదర్శన

మదురై డిసెంబరు 28

అవసర వస్తువుల ధరలు వినరీతంగా ఎరిగిపోయినందుకు నిరసనగా నేడు మదురై కమ్యూనిస్టుపార్టీ నాయకత్వాన జిల్లా కలెక్టరు కార్యాలయంముందు పెద్ద ప్రదర్శన జరిగింది ప్రదర్శనలో ఐదువందలమంది పాల్గొన్నారు.

అంతకుముందు ప్రదర్శకులు పట్టణంలోని ప్రధాన వీధులగుండా నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిపారు.

ప్రదర్శకుల ప్రతినిధివర్గం జిల్లా కలెక్టరును కలుసుకొని ఒక మెమోరాండం సమర్పించింది వెంటనే చౌక ధర దిపోలను తెరవాలని కార్డులపై వందదార పంపకం సాగించాలని వారా మెమోరాండంలో కోరారు

ఉస్మానియా ప్రయూనివర్సిటీ పరీక్ష

విశ్వవిద్యాలయ ప్రకటన

హైద్రాబాదు డిసెంబరు 28

1964 మార్చిలో పూర్వ పద్ధతిలో ప్రయూనివర్సిటీపరీక్షలు అఖిలపర్యాయం జరుగుతాయనీ, మరింక పూర్వపు పద్ధతి ప్రకారం జరగబోవనీ ఉస్మానియా విశ్వవిద్యాలయంవారు ఒక పత్రికా ప్రకటన చేశారు దానిలో ఇంకా ఇల్లా వుంది.

1964 మార్చి-ఏప్రిల్ నెలలలో పూర్వ పద్ధతి ప్రకారం జరిగే ప్రయూనివర్సిటీ పరీక్షలు 1962-63 విద్యా సంవత్సరానికి నిర్ణయించిన పాఠ్య పుస్తకాలమీదనే నిర్వహించబడతాయి '

పుట్‌పాత్ దుకాణదారుల సంఘం

హైద్రాబాద్ డిసెంబరు 28

శ్రీ టి గోవిందసింగ్ అధ్యక్షులుగా శ్రీ వరీఉద్దీన్‌ఖాన్ కార్యదర్శిగా హైద్రాబాద్ పుట్‌పాత్ దుకాణదారుల సంఘం నిన్న ఏర్పడింది ఈ సంఘం జాతీయకాంగ్రెసుకు అనుబంధంచేయబడింది.

న్యాయ కళాశాల ప్రవేశంలో ఆంక్షలు విధించాలని

శ్రీ కోకా సుబ్బారావు

పాలెం డిసెంబరు 28

వైద్య సాంకేతిక విద్యా విభాగానే న్యాయ కళాశాలలో విద్యార్థులను చేర్చుకొనడానికి గూడ కొన్ని ఆంక్షలను ప్రవేశపెట్టాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ కోకా సుబ్బారావుగారు నేడిక్కడ సూచించారు

పాలెం న్యాయవాదుల సంఘం నిన్న యిచ్చిన విందు సందర్భంలో ప్రసంగిస్తూ న్యాయ విద్య అనంతరం ఒక సంవత్సరం అప్రెంటిస్ చేయాలనేది కేవలం పార్టు మాత్రమేనని ఆయన చెప్పారు.

బ్యాంకుల జాతీయకరణ

(1 వ పేజీ తరువాయి)

కుటుంబ బాలబాలికలకు ప్రాథమిక విద్యార్థులు నుండి విశ్వవిద్యాలయ స్థాయివరకు ఉచిత విద్యను గరప

మహారాష్ట్రలో గోవా విలీనానికై వొత్తిడి చేయరుట

ప్రధాని నెహ్రూతో సమావేశం అనంతరం గోవా ముఖ్యమంత్రి శ్రీ బందోడ్కర్ ప్రకటన

న్యూఢిల్లీ డిసెంబరు 28

గోవాను మహారాష్ట్రలో వెన్వెంటనే విలీనం చేయాలని తమ పార్టీ వొత్తిడి చేయబోదని ఈ విషయంలో కొన్ని ఇబ్బందులు ఉండటమే దీనికి కారణమని గోవా ముఖ్యమంత్రి శ్రీ దయానంద్ బందోడ్కర్ నేడిక్కడ చెప్పారు.

శ్రీ బందోడ్కర్ ప్రధాని నెహ్రూను ఈ రాత్రి కలుసుకొని సంభాషించారు. ప్రధాని నెహ్రూతో తాను ఇటీవల జరిపిన చర్చలు సంతృప్తికరంగా వున్నాయని కొన్ని వర్గాలవల్ల సృష్టించబడ్డ దురవగాహనలు తొలగిపోయాయని ఆయన అన్నారు.

కేంద్రం తన ప్రభుత్వానికి సంపూర్ణమైన మద్దతు యివ్వగలదని ప్రధాని నెహ్రూ తనకు హామీ యిచ్చారని బందోడ్కర్ పేర్కొన్నారు.

కొన్ని ఇబ్బందుల కారణంగా గోవాను మహారాష్ట్రంలో వెన్వెంటనే విలీనం చేయాలని తమపార్టీ వొత్తిడి చేయబోదని ఆయన అన్నారు. అయితే ఆ ఇబ్బందులేమిటో ఆయన వివరించలేదు.

గోవా మహారాష్ట్రలో విలీనం కావడానికి ఇంకొక రెండేండ్లు పట్టవచ్చని గోవా ముఖ్యమంత్రి భావిస్తున్నట్టుగా తెలుస్తోంది.

గోవా శాసనసభలో మెజారిటీ సభ్యులను నామినేట్‌చేసే విషయాన్ని శ్రీ బందోడ్కర్ శ్రీ నెహ్రూతో ప్రస్తావించారని, అయితే ఇప్పుడీ విషయంపై ఎట్టుపట్టవద్దని మరికొంత కాలంపాటు వేచి వుండవలసిందని ప్రధాని నెహ్రూ చెప్పినట్లు తెలుస్తోంది.

అంతకు ముందు శ్రీ బందోడ్కర్ ఇక్కడొక పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ గోవాను మహారాష్ట్రలో విలీనంచేసే సమస్యపై బొంబాయి సభలో ప్రధాని చేసిన ప్రసంగాన్ని బట్టి ప్రధాని తన అభిప్రాయాన్ని మార్చుకొన్నట్టు కన్పిస్తున్నదని చెప్పారు. విలీనానికి కాంగ్రెస్ ఎన్నడూ వ్యతిరేకి కాదని అయితే కొంత కాలంపాటు వేచివున్నట్లయితే ప్రజల అభిమతం ప్రకారం నిర్ణయం తీసుకొనబడుతుందని ప్రధాని బొంబాయి సభలో చెప్పారని శ్రీ బందోడ్కర్ పేర్కొన్నారు.

గోవాలో జరిగిన ఎన్నికలపై అక్కడి ప్రతిపక్షాలు శ్రీ నెహ్రూకు తప్పు అభిప్రాయాలు కలిగించాయని అందువల్ల ప్రధానికి ఈ విషయంలో కొంత దురవగాహన కలిగిందని, బహుశ మేము మా అభిప్రాయాలను తెలుపగా వాటికి కొంత విలువవున్నట్టు ప్రధాని భావించారని ఆయన వక్కాణించారు.

గోవాలో భూసంస్కరణలు, కార్మిక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం తన సత్వర కార్యక్రమమని శ్రీ బందోడ్కర్ తెలియజేశారు.

మహారాష్ట్రలో గోవా విలీన సమస్యను వెన్వెంటనే చేబట్టకపోవడమంటే చేసిన వాగ్దానానికి కట్టుబడక పోవడమేగదా అని ప్రశ్నించగా, రాష్ట్రశాసన సభలో అందుకనుగుణంగా తీర్మానించ వచ్చని, అయితే దీనిపై తుది నిర్ణయం చేయవలసింది కేంద్ర ప్రభుత్వమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. విలీనమే జరిగితే అదిమహారాష్ట్రలోనేనని ఆయనస్పష్టంచేశారు.

గోవాలో భాషాసమస్యపై ఎన్నడూవివాదం లేనేలేదని గోవాలో మద్యపాన నిషేధం ప్రవేశ పెట్టబడదనీ మహారాష్ట్ర వైఖరి మద్యపాననిషేధ చట్టాన్ని సవరించడానికి ప్రయత్నిస్తోందని శ్రీ బందోడ్కర్ తెలియజేశారు.

గోవాను మహారాష్ట్రలో విలీనంచేసే సమస్యపై తప్పితే కాంగ్రెసుకూ, మహారాష్ట్రవాది గోమంతక్ పార్టీకి మధ్య విభేదం ఏమాత్రమూ లేదని ఆయన స్పష్టం చేశారు.

మహారాష్ట్రలో గోవా విలీనం చేయబడుతుందని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చినట్లయితే, మేము గోమంతక్ పార్టీని రద్దుచేసుకొంటామని గోవా ముఖ్యమంత్రి తెలియజేశారు.

శ్రీ బందోడ్కర్ ప్రధాని నెహ్రూతోపాటు కేంద్ర హోంమంత్రి శ్రీ నందా హోంశాఖ సహాయ మంత్రి శ్రీ హజర్నవీస్, మాజీ-ఆర్థిక మంత్రి శ్రీ మురార్జీ దేశాయీలను కూడా కలుసుకొన్నారు ఆయన రేపు రాత్రి ఇక్కడ నుంచి పాంజిమ్‌కు బయలుదేరు తున్నారు.

నేపాల్‌కు సిమెంటు ఫ్యాక్టరీ

రష్యా నిర్మిస్తానన్న విషయం తనకు తెలియదని సోవియట్ రాయబారి

కాఠ్మండు డిసెంబరు 28

చైనా మొదట నిర్మిస్తానని తరువాత ఆలస్యత ఏమెంటు ఫ్యాక్టరీని నేపాల్ లో సోవియట్ నిర్మిస్తానని తెలియజేసిందన్న విషయం తనకేమీ తెలియదని నేపాల్‌లోని సోవియట్‌రాయబారిని న్యూఢిల్లీలో విలేకరులు ప్రశ్నించగా చైనా నిరాకరించిన తరువాత ఫ్యాక్టరీ నిర్మాణాన్ని సోవియట్ సహాయంతో నిర్మించుకోవడానికి నేపాల్ అనుమతిస్తుందని గత వారంలో ఒక స్థానిక వారపత్రిక ప్రకటించింది ఈ సమస్యపై చర్చించడానికి సోవియట్ ప్రతినిధివర్గం త్వరలోనే నేపాల్‌కు సందర్శిస్తుందని కూడ ఈ పత్రిక పేర్కొంది

నేపాల్ మాజీ ప్రధాని తులసీగిరి గతంలో సోవియట్ సందర్శించిన సందర్భంలో నేపాల్‌కు సోవియట్ సహాయ సహకారాల ప్రతిపాదనలపై సంభాషణలు జరపడానికి నేపాల్ ప్రభుత్వ ఆహ్వానంపై సోవియట్‌మంత్రిత్వశాఖ ప్రతినిధి వర్గం వచ్చే సంవత్సరం ప్రారంభంలో నేపాల్ వస్తుందని సోవియట్‌రాయబారి తెలియజేశారు.

120 కిలో మీటర్ల జనకాపూర్ నిమ్రోడ్డును సోవియట్‌రష్యా నిర్మిస్తుందని కూడ ఆయన చెప్పాడు.

పారిశ్రామిక శాంతి అమలు జరుపుటలో లోపాలు

శ్రీ నందా వివరణ

న్యూఢిల్లీ డిసెంబరు 27

పారిశ్రామిక శాంతికి భంగంకలిగించే వారిపైన ముఖ్యనిర్మాణములో ఉత్పత్తికి దెబ్బ తీసే పనులకు పూనుకొనే వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర హోంశాఖామంత్రి శ్రీ గుల్జారీలాల్‌నందా కార్మిక త్రైపాక్షిక స్థాయీసంఘానికి తెలియచేశారు

దేశంలో అత్యవసరపరిస్థితులలో ఉత్పత్తిని దెబ్బతీయడం సహించమని ఆయన అన్నారు. ఉత్పత్తిలో జాప్యం జరుగుతున్నా, లేక సమ్మె జరిగినా ప్రభుత్వం చూసుకోదని ఆయన అన్నారు

అయితే సమ్మె జరగవలసిన పరిస్థితులు ఏర్పడితే అందుకు తగిన కారణాలు వుంటాయని ఉద్యోగస్తులు, యజమానులు గుర్తించడం అవసరమని ఆయన తెలిపారు ఆ పరిస్థితులను పరిశీలించి, ఇబ్బందులను తొలగించాలని కోరారు.

పారిశ్రామిక వేత్తలు కార్మిక నాయకులు క్రమ శిక్షణా నిబంధనలను పారిశ్రామిక శాంతి ఒప్పందాన్ని అంగీకరించినప్పటికి, ఆ నిర్ణయాల వెనకవున్న ఉద్దేశాలకు దిగువ స్థాయికి తీసుకపోయి అమలు జరపడం లేదని ఆయన అన్నారు. ఇందుకు కేంద్ర ప్రభుత్వంలోపాలు, రాష్ట్ర ప్రభుత్వలోపాలు లేవుఅని తాననడాలనని ఆయన అన్నారు అయితే అంతా ఆ లోపాలను సరిచేసుకోవాలన్నారు

కార్మిక స్థాయీసంఘ సమావేశానికి కేంద్ర మంత్రులు శ్రీ హెచ్ సి దాసప్ప, శ్రీ సి సుబ్రహ్మణ్యం శ్రీ మొహబ్‌చంద్‌ఖన్నా, శ్రీ కె రమురామయ్య, కేంద్ర కార్మిక సహాయ మంత్రి శ్రీ జయసుఖ్‌లాల్ హాథీ, యిద్దరు ఉపమంత్రులు శ్రీ పి. ఆర్ వట్టాఖిరామన్ శ్రీ ఆర్ కె మాలవీయగారలు కూడా హాజరయ్యారు.

మద్రాసు, బీహారు ముఖ్యమంత్రులు శ్రీ యం భక్తవత్సలం, శ్రీ కె ని పాటిల్ గారలు సమావేశానికి వచ్చారు

అంతకుముందు రాష్ట్ర కార్మికశాఖామంత్రులతో ఇష్టాగోష్ఠి సమావేశంలో మాట్లాడుతూ కార్మికుల న్యాయమయిన కోర్కెలనన్నింటిని ఆమోదింతవలసినదిగా శ్రీ నందా కోరారు

కాశ్మీర్ భారత్ అంతర్భాగం

సదరరియాసత్ ఉద్ఘాటన

వారణాసి డిసెంబరు 28

కాశ్మీర్ భారతదేశంతో విడదీయరాని అంతర్భాగమని దీనిపై జనవాక్య సేకరణ అన్న సమస్యేలేదని కాశ్మీర్ సదరరియాసత్ కరణ్‌సింగ్ నేడిక్కడ ఉద్ఘాటించారు.

భారతదేశంలోని వారణాసినగాని మరేదైనా పట్టణంలోగాని జనవాక్య సేకరణ జరపాలంటే ఎంత అర్థంపాతమో, కాశ్మీర్‌పై జనవాక్యసేకరణ జరగాలనేది కూడా అంతేనని ఆయన నేడిక్కడ పాత్రికేయులతో సంభాషిస్తూ చెప్పారు

భారత రాజ్యాంగంలోని కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కలిగించే నిబంధనను త్రమేణా తొలగిస్తారని కూడా ఆయన చెప్పారు

వారణాసి సంస్కృత విశ్వవిద్యాలయ అభివృద్ధికి తాను ముగ్ధుడనయ్యానని జమ్మూలోని రఘునాథ సంస్కృత విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించే 50 మంది విద్యార్థులను త్వరలోనే ఇక్కడికి విద్యాభ్యాసానికి ఎంపికచేయనున్నామని ఆయన చెప్పారు

లడక్ సమస్యలను అందనా చేయడానికి సాధ్యంకాని ప్రదేశమని చెబుతూ లక్ష జనాభా గలిగిన ఈ ప్రాంతం ప్రజల పరిస్థితులను అభివృద్ధివరచడానికి తన ప్రభుత్వం కృషి ప్రయత్నిస్తుందని చెప్పారు పొద్ద విద్యా బోధనకు త్వరలోనే ఈ ప్రాంతంలో ఒక కళాశాలనునెలకొల్పుతామని ఆయన తెలియజేశారు గత వదేండ్లలో కాశ్మీర్ రాష్ట్రం విద్యారంగంలో గుణనీయమైన అభివృద్ధిని సాధించిందని ఆయన తెలియ జేశారు

ఖనిజ సంపద సమృద్ధిగా వున్న జమ్మూ కాశ్మీర్ ప్రాంతంలోని బొగ్గును త్రవ్వి తీయడానికి ప్రభుత్వ రంగంలో ఒక పారిశ్రామిక సంస్థను నిర్మించామని ఆయన చెప్పారు

ప్రస్తుతం ఈ ప్రాంతంలో పారిశ్రామికాభివృద్ధి త్వరిత గతిలో జరుగుతూవుందని ఎరిశ్రామిక వృద్ధికి భంగం కలిగించే రవాణా విషేధాన్ని తొలగించడానికి ప్రభుత్వం చేస్తూవున్నామని చెప్పుతూ జమ్మూ వరకూ దాదాపు 2 వందల మైళ్ళ దూరం రైల్వే లైను వేయాలని అనుకుంటున్నామని తెలియ జేశారు.

మైసూరు విద్యార్థుల ఆందోళన కొనసాగింపు

బెంగుళూరు, డిసెంబరు 28

గత సాయంత్రం నిరసనవ్రతం ప్రారంభించిన నలుగురు విద్యార్థులు విధానసౌధముందు నేడుకూడా నిరసనవ్రతం కొనసాగించారు

డిసెంబరు 12 వ తేదీన ప్రారంభమయిన విద్యార్థుల సమ్మెకూడా కొనసాగుతూనేవున్నది.

కొంతకాలం క్రితం రద్దుచేసిన ఉచిత విద్యార్థుల వేతనాలను పునరుద్ధరిస్తూ నిన్న ముఖ్యమంత్రి ఒక ప్రకటన చేశారు

1960 61 లో వున్న వేతనాల విధానాన్నే వుంచాలని కూడా విద్యార్థులు కోరుతున్నారు అదిజరిగెంతవరకు సమ్మె, నిరసనవ్రతంకూడా కొనసాగుతాయి.

సెకండరీ టీచర్ల కోర్కెలపై శ్రీ నెహ్రూకు మెమొరాండం

ఉపాధ్యాయ సమాఖ్యచే సమర్పణ

న్యూఢిల్లీ డిసెంబరు 28

అఖిలభారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య తరపున 21 మంది సభ్యులతోకూడిన ఒక ప్రతినిధివర్గం నేడు ప్రధాని నెహ్రూను ఆయన కార్యాలయంలో కలుసుకొని తమ కోర్కెలపై ఒక మెమొరాండం సమర్పించారు.

అఖిలభారత సెకండరీ ఉపాధ్యాయుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యస్ పి రాయ్ ఈ ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించారు

దేశమంతటా ఉపాధ్యాయులందరికీ సమానమైన వేతనాలు, తదితర ఉద్యోగ నియమనలు అమలు పరచాలని పెన్షన్ ఎత్తకాన్ని ప్రవేశపెట్టాలని విద్యావిధానాన్ని రూపొందించే అన్ని సంస్థలలోను ఉపాధ్యాయులకు తగినంత ప్రాతినిధ్యం యివ్వాలని, మొదలయిన కోర్కెలను ప్రతినిధివర్గంవారు ఈ మెమొరాండంలో కోరారు

హ్యూలెట్ జాన్‌సన్ క్యూబా పయనం

లండన్ డిసెంబరు 28

89 సంవత్సరాల వృద్ధుడు కమ్యూనిస్టు అభిమానిగా పేరుపొందిన డీన్‌ఆఫ్ కాంటర్‌బరీ డాక్టరు హ్యూలెట్ జాన్‌సన్ క్యూబా విప్లవ వార్షికోత్సవంలో పాల్గొనేందుకు వెళ్ళారు

ఏప్రిల్ నెల 21 న డాక్టరు జాన్‌సన్ ఆయన భార్య చైనా కూడ వెళ్ళుతున్నాయి.

బెంగాల్ శాసనసభనుండి ప్రతిపక్షాల వాకౌట్

కలకత్తా డిసెంబరు 28

గత సెప్టెంబరులో పురులియాజిల్లా ఆహార ప్రదర్శనలు జరిగిన సందర్భంలో పోలీసులు జరిపిన అకృత్యాలగురించి చర్చించాలని నేడు బెంగాల్ శాసనసభలో ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని డిప్యూటీ స్పీకరు త్రోసివేసిన ఫలితంగా నేడు తిరిగి శాసనసభనుండి ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

ప్రసిద్ధ శాస్త్రవేత్త శ్రీ కంచి శేషగిరిరావు మరణం

మచిలీపట్నం డిసెంబరు 28

ప్రసిద్ధ శాస్త్రవేత్త నాటక రచయితయిన శ్రీ కంచి శేషగిరిరావు నిన్న ఇక్కడ ప్రభుత్వ ఆస్పత్రిలోవనిపోయారు

లేబొరేటరీలో పని చేస్తున్నప్పుడు ఆయన ఒళ్ళు కాలగా ఆసుపత్రిలో చేర్చారు. అయినా లాభం లేక పోయింది

వందదార ఉత్పత్తికి కొత్తవిధానాన్ని కనుగొన్నందుకు పృథ్వి ఇంటర్నేషనల్ ట్రస్టు శ్రీ శేషగిరిరావుకు స్వర్ణపతకాన్ని యిచ్చి సత్కరించింది.

మానవుని పరిణామాలు" అన్న ఆయన గ్రంథానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆయనకు బహుమతి యిచ్చింది జగోళశాస్త్రంపై వ్రాసిన ఒక గ్రంథానికి తెలుగు భాషాసమితివారు మరొక బహుమతి ఇచ్చారు

జాతీయ విజ్ఞానానికిసంబంధించిన గ్రంథాలు, అనేక తెలుగు నాటకాలు కూడా శ్రీ శేషగిరి రావు వ్రాశారు

శ్రీ శేషగిరిరావు వయస్సు 44 సంవత్సరాలు.

చనిపోయిన స్త్రీనేత్రాలు గ్రుడ్డివారికి దానం

అలహాబాద్, డిసెంబరు 28

డిసెంబరు 28 వ తేదీన ఊబ్బుట తనిపోయిన 70 సంవత్సరాల బెంగాలీ మహిళమ్మ రెండు నేత్రాలను ఇద్దరు గ్రుడ్డివాళ్ళకు అతికించే ప్రయోగం జయప్రదంగా జరిగిందని స్థానిక కంటి ఆస్పత్రి డాక్టరు తెలియజేశారు

ఆమె చనిపోకముందు తన రెండు నేత్రాలను ఆస్పత్రికి దానంచేస్తూ వీలునామాపత్రం వ్రాసియిచ్చింది.

ఈ రెండు నేత్రాలలో ఒక దానిని 10 సంవత్సరాల బాలికకు 22 సంవత్సరాల యువకునికి రెండోది అతికించామని డాక్టరు తెలియజేశారు.

శ్రీనగర్‌లో ఉద్రిక్తత

(1వ పేజీ తరువాయి)

ప్రజలు ఊరేగింపుతో హజ్రత్‌బల్ మసీదుకు చేరుకొన్నారు వీరిలో తమ చంటిబిడ్డలతో సహా ఈ ఊరేగింపులలో పాల్గొన్నారు

టాక్సీలు టాంగాలు బందయిపోవడంతో శ్రీనగర్‌లో రాకపోకలు స్తంభించిపోయాయి

ఇదిలావుండగా కేంద్ర హోంమంత్రి శ్రీ నందా కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీగులామ్‌తో ఫోన్ ద్వారా ఎప్పటికప్పుడు మాట్లాడుతూ తాజా పరిణామాలను అడిగి తెలుసుకుంటున్నట్టు తెలుస్తోంది. ఈ సంఘటనవల్ల ఏర్పడ్డఉద్రిక్తతను ఎదుర్కొనడానికై రాష్ట్రప్రభుత్వానికి అవసరమైన సహాయం చేయడానికి శ్రీ నందా తన సంసిద్ధతను తెలియజేసినట్లు కూడా తెలుస్తోంది

శ్రీనగర్‌కు సి. ఐ. డి. ల పయనం

కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం కేంద్ర నేరపరిశోధక సంస్థకు చెందిన ఇద్దరు అధికారులు ఈ చోరీపై దర్యాప్తు చేస్తున్నారని తెలుస్తోంది వారు ఇప్పటికిప్పుడే శ్రీనగర్ చేరుకొన్నారు కూడా

శ్రీ తరీఖ్ ప్రకటన

ఈ చోరీపై రాజ్యసభ సభ్యుడైన శ్రీ ఎ యం తరీఖ్ న్యూఢిల్లీలో ఒక ప్రకటన చేస్తూ తమ కొర్కెలు నెరవేరనటువంటి కొన్ని శక్తులు రాజకీయ లేదా వ్యక్తిగతమైన ప్రయోజనాలు సాధించుకోడానికి ఈ చోరీ జరిపివుంటారని విమర్శించారు కేంద్ర ప్రభుత్వం ఈ సంఘటనపై కేంద్ర నేరపరిశోధక సంస్థద్వారా సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు

భారతీయులందరికీ పవిత్రమైన ఈ శరీరాన్ని ఏ ఇరుగు పొరుగు దేశానికి దొంగతనంగా చేరవేయడాన్ని భారత ప్రభుత్వం అనుమతించరాదని కూడా శ్రీ తరీఖ్ విజ్ఞప్తి చేశారు.

సాధిక్ విజ్ఞప్తి

జాతీయ మహాసభ ఉపాధ్యక్షుడు జి ఎం సాధిక్ మాజీ రెవిన్యూ మంత్రి సయ్యద్ మీర్ ఖాసిం శ్రీనగర్ పట్టణంలోని వివిధ ప్రాంతాలను పర్యటించి ప్రజలు ప్రశాంతంగా వుండవలసినదిగా విజ్ఞప్తి చేశారు

అలాగే జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు తదితరులు కూడా ఇలాంటి విజ్ఞప్తినే చేశారు

మహమ్మద్ ప్రవక్త పవిత్ర కేశం మాయమైనందుకు నిరసనగా కాశ్మీర్ లోయ అంతటా వివిధ ప్రాంతాలలో ప్రజలు ప్రదర్శనలుచేశారని ఇక్కడికి అందిన వార్తలనుబట్టి తెలుస్తూవుంది

సదర్‌రియాసత్ సంతాపం

వారణాసి, డిసెంబరు 28

మహమ్మద్ ప్రవక్త పవిత్రశరీరం దొంగిలించబడ్డందుకు, జమ్మూ-కాశ్మీర్ సదర్‌రియాసత్ కరణ్‌సింగ్ నేడిక్కడ తన గాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఇక్కడ పత్రికా విలేకరులతో సంభాషిస్తూ, ఈ శరీరం భక్తివిశ్వాసాలకు చిహ్నమని, దీనిని కనుగొనడానికి చేయవలసిన ప్రయత్నాలన్నీ చేస్తామని ఆయన చెప్పారు.

హర్తాల్ జరిపేందుకు పెడన మాస్టర్ పీటర్ల నిర్ణయం

పెడన డిసెంబరు 29

కృష్ణా జిల్లా పెడన మాస్టర్ పీటర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం, 60, 60 నంబరు సూత్రధరల విపరీతంగా పెరిగినందుకు నిరసన సూచకంగా 30 వ తేదీ సోమవారం హర్తాల్ జరపడానికి నిశ్చయించారు

మొన్న 2 వ తేదీన జరిగిన సంఘ సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు

60, 60 నంబరు సూత్ర ధరలు విపరీతంగా పెరిగినందున మాస్టరు పీటర్లు చేసేత పని వారికి పని చూపలేని విషమ స్థితి ఏర్పడుతున్నదనీ, చేసేత పరిశ్రమలో పరిత్యక్తత ఏర్పడుతున్నదనీ, ఈ పరిస్థితిని తొలగించేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసిందనీ ప్రభుత్వానికి టెలిగ్రాములు పంపారు. (పి పి)

గంజాయి దొంగ రవాణా కేసు

ప్రాథమిక విచారణ వెంటనే పూర్తి చేయాలని శ్రీ గౌతం విజ్ఞప్తి

లక్నో డిసెంబరు 28

గంజాయి దొంగరవాణా కేసును ఆలస్యం చేయకుండా ప్రాథమిక విచారణ జరిపించి ఈ కేసుతో సంబంధం ఉన్నదని కొందరు మంత్రులపై వచ్చిన ఆరోపణలనుండి వారిని కాపాడమని ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శులలో ఒకరైన శ్రీ మోహన్‌లాల్ గౌతం ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా కృపలానీకి విజ్ఞప్తిచేశారు

కేసుపెట్టే వీలున్నట్లయితే సుప్రీంకోర్టు జడ్జికి విచారణను అప్పగించాలనీ కేసుపెట్టే వీలులేనట్లయితే యింతటితో ఆ విషయాన్ని విరమించి ఆరోపణలు తప్పనీ, మంత్రులు నెన్నవారనీ ప్రజలు అనుమానించనవసరంలేదనీ ముఖ్యమంత్రి ప్రకటించాలని శ్రీ గౌతం ముఖ్యమంత్రికి వ్రాసిన ఉత్తరంలో కోరారు

శ్రీ గౌతం పత్రికలవారితో మాట్లాడుతూ, కేసుపెట్టటానికి వీల్లైతే, యిందులోసంబంధం ఉన్నదనే మంత్రిని విచారణ పూర్తి అయ్యేవరకు మంత్రి పనిచేయకుండా ఆపాలనికూడా తాను ముఖ్యమంత్రికి చెప్పాననికూడా చెప్పారు

హరిద్వార్ నౌకాశ్రయం 1967 నాటికి అయిదువేల సరకులను ఎత్తిదింపే పనికి సిద్ధమవుతుందని కేంద్ర నౌకా రవాణాశాఖ తెలిపారు.

లోభచెర్రావద్ద సరిహద్దు సంయుక్త పరిశీలన పూర్తి అయినట్లు భారత అధికారి ప్రకటన

ఎల్లాంగ్ డిసెంబరు 28

లోభచెర్రా వద్ద ఖాస్తీ జైయంతియా కొండల సరిహద్దు పొడవున భారత రక్షణ దళాలు, పాకిస్తాన్ రైఫిల్ దళాలు జరిపిన సంయుక్త పరిశీలన పూర్తి అయినట్లు అధికార రీత్యా నేటిరాత్రి యిచ్చట తెలిసింది

డిసెంబరు తొమ్మిదవ తేదీన పాకిస్తాన్ దళాలు టీ తోటల ప్రాంతంలోకి దౌర్జన్యంగా ప్రవేశించినప్పుడు ఈ కాల్పులు జరిగాయి

ఉభయులు గుర్తించిన సరిహద్దు గీతకు 150 గజాలు దక్షిణంగా పాకిస్తాన్ రైఫిల్ దళాలు వెనక్కు వెళ్ళాలనీ భారత రక్షణ దళాలు ఉత్తరంగా నూటయాభై గజాల దూరంలో ఉండాలనీ ఉభయులు అంగీకరించారు

సైనికులు ఉండవలసిన సరిహద్దు విషయంలో అది ఉన్నతాధికారులకు సంపించాలని పాకిస్తాన్ పక్షపాతి సూచించడంవల్ల ఒడంబడిక జరగలేదు

దేశమంతటికి ఒకే విద్యుచ్ఛక్తిరేటు

డా॥ రాంసుభాగ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ డిసెంబరు 28

యూనిట్ ఒకటికి తొమ్మిది నయాపైసల వంతున దేశమంతటా ఒకేవిధమైన విద్యుచ్ఛక్తి రేటును నిర్ణయించే పథకాన్ని గురించి కేంద్ర ప్రభుత్వం ఆలోచించుతున్నదని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి డా రాంసుభాగ్‌సింగ్ నేడిక్కడ అన్నారు

దేశంలో పారిశ్రామిక, వ్యవసాయ అభివృద్ధిని త్వరితఎరిచేటందుకు ఈ దర్యాప్తు సుంటున్నట్లు ఆయన తెలియచేశారు

సప్తమ నౌకాదళ సంచారంపై సింహళ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి విమర్శ

కొలంబో డిసెంబరు 28

హిందూ మహాసముద్రంలో అమెరికా సప్తమ నౌకాదళం సంచారం చేయడంపట్ల తన వ్యతిరేకతను తెలియజేస్తూ సింహళ ప్రభుత్వం అధికార పూర్వకంగా నిరసన తెలియజేయాలని సింహళ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి పీటర్ తునిమాన్ నేడిక్కడ ఒక ఉపన్యాసంలో అన్నారు

ఆయన తన ప్రసంగంలో ఇలా అన్నారు ఈ పరిస్థితిపై మాకీభావం వహించిన సింహళ ప్రభుత్వ విధానాన్ని మేము అంగీకరిందాలము

సముద్రంపై ఇతరదేశాలకువలెనే అమెరికా యుద్ధనౌకలకు స్వేచ్ఛగాతిరిగే హక్కువున్నదని వాదించడం బుద్ధిహీనత అని ఆయన విమర్శించారు ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి వ్యాపారనిమిత్తమై నౌకలు స్వేచ్ఛగా తిరగటానికి వీలున్న విషయానికీ దీనికీ సంబంధమేమిటని ఆయన ప్రశ్నించారు అమెరికా సప్తమ నౌకాదళానికి కావలసింది ఈ సముద్రప్రాంతంలో సంచారానికి స్వేచ్ఛ మాత్రమేకాదు హిందూమహాసముద్రానికి దానిని ఆనుకొనివున్న దేశాలకు 'కావలా' పెట్టడం

దానిని ఏనాడూ అంగీకరించకూడదు"అని ఆయన నొక్కివక్కాణించారు

అమెరికా బ్రిటిష్ నూనె కంపెనీలనుండి చూసి పంపకాన్ని సింహళం స్వాధీనం చేసుకొనవున్న సమయంలో సప్తమ నౌకాదళ సంచారాన్నిగురించి ఈ నిర్ణయాన్ని అమెరికా సమర్థిస్తున్నదని ఆయన తెలియచేశారు.

సింహళ భారతీయుల సమస్య

వెంటనే పరిష్కరించాలని పెరీరా ఉద్బోధ

కొలంబో డిసెంబరు 29

శాంతియుతంగా పరిశీలించటానికి ఆలోచించటానికి తగిన సమయం ఉండగానే సింహళంలోని భారతీయుల సమస్య పరిష్కారం కాకపోతే సింహళదేశ నిజమైన శాశ్వత ప్రయోజనాలకు ద్రోహం చేసినవారమౌతామని శ్రీ లంక సమ సమాజ్‌పార్టీ (ట్రాట్స్కీ) నాయకుడు శ్రీ డాక్టర్ ఎన్ ఎం పెరీరా నేడిచ్చట ఉద్ఘాటించారు

ఇప్పుడు గనక దీనిని మనం పరిష్కరించక పోతే ఉద్రేకంతో త్వరపడి నిర్ణయాలు చేయవలసిన పరిస్థితులు యేర్పడతాయని కూడా చెప్పారు

మాతుగా మాలో జరుగుతున్న లంక స్టీల్ పరిశ్రమ యూనియన్ వార్షికసభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ పెరీరా పై విషయాన్ని చెప్పారు

ప్రతి ప్రభుత్వం యీసమస్య పరిష్కారానికి మార్గాలు చేపట్టుతున్నామని చెప్పటమేగాని అసలు పరిష్కారం కావాలనే కోర్కెలేదనీ శ్రీమతి సిరిమావో ప్రభుత్వంకూడా యిందుకు భిన్నంకాదనికూడా శ్రీ పెరీరా అన్నారు

ఎన్నికల సమయంలో అతివాదులను ఎదుర్కోటానికి యూనైటెడ్ నేషనల్ పార్టీకి గానీ, అధికారంలోవున్న శ్రీ లంకప్రీడంపార్టీకి గాని ఈ సమస్య అనుకూలమైన ఆయుధంగా ఉన్నదన్నారు

ఈ విషయమై స్వాతంత్ర్యభారత జాతీయ హ్రస్వదృష్టివలన యీ పార్టీలకు కొంతకాలం లాభం చేకూరవచ్చు కానీ చివరకు జాతికే ఉపద్రవకరంగా తయారౌతుందని కూడా చెప్పారు

అందువలననే యీ సమస్య శాశ్వత పరిష్కారానికి, నిష్పక్షపాతమైన, ఆదరణీయమయిన విధానాలను అతివాద సంపటన సూచించిందని చెప్పారు. ఈ ఎధానాలను సింహళ కార్మిక సంఘం భారత కార్మిక కాంగ్రెసు నాయకులు వ్యతిరేకించినందుకు తనకు ఆశ్చర్యం కలుగలేదన్నారు

దీని పరిష్కారం వారికి అక్కర లేదనీ యీ సమస్యను కుతకుతలాడేటట్లు అట్టిపెట్టి దేశక్షేమాన్ని బలిపెట్టాలని వారు భావించుతున్నారనీ చెప్పారు.

ఈ విషయమై భారత ప్రభుత్వంతో సంప్రదించి మూడున్నర సంవత్సరాలు అయినా ఈ సమస్య పరిష్కారం అయ్యేసూచనలు ఎక్కడా లేవనీ ఈ సమస్య పరిష్కారం కావాలని యీ ప్రభుత్వానికి ఉన్నట్లు తనకు విశ్వాసం లేదని కూడా అన్నారు

ఎస్టేటులోని పిల్లలకు విద్యగరపే విషయం అనుసరించిన విధానం అమానుషమైనదనీ, పెద్ద నేరమైనదనని వర్ణించారు

తూర్పుజర్మనీ భారతదేశాలమధ్య వాణిజ్య ఒప్పందం

న్యూఢిల్లీ డిసెంబరు 28

జర్మన్ ప్రజాస్వామిక రిపబ్లిక్ భారతదేశాలమధ్య ప్రస్తుతమున్న వ్యాపార ఒప్పందాన్ని కొనసాగించడానికి ఉభయ ప్రభుత్వాలు నేడిక్కడ ఒక ఒప్పందంపై సంతకాన్ని చేశాయి వచ్చే సంవత్సరం ఉభయ దేశాల మధ్య 300 మిలియన్లు రూపాయల మేరకు పరస్పరం వ్యాపారం సాగిస్తాయి

ఈ ఒప్పందం ప్రకారం తూర్పు జర్మనీ భారతదేశం నుండి 20 మిలియన రూపాయల ఖరీదుచేసే ఇంజనీరింగ్ సరకులూ రసాయనిక వస్తువులను పత్తిని తోళ్ళ చేసేవి ఎరికరాలనూ చేతి ఎరికరాలలో తయారైన వస్తువులూ ఎగుమతి చేసుకుంటుంది

భారతదేశం భారీ విద్యుచ్ఛక్తి పరికరాలను స్పింటింగ్ యంత్రాలను రసాయనిక ఎరువులను సినిమా నుడి ఫిలింను దిగుమతి చేసుకొంటుంది.

చైనా-రుమేనియాల మధ్యవర్తకం పెంపుదల

హాంకాంగ్ డిసెంబరు 28

చైనా-రుమేనియాలమధ్య 1963లో జరిగిన దానికంటె ఎక్కువ వర్తకం జరుపుకోడానికి ఉభయదేశాలమధ్య పెకింగ్‌లో వర్తకసంధిపై సంతకాలు జరిగాయని రేడియో పెకింగ్ తెలియజేసింది రుమేనియాకు చైనా ఖనిజాలు, వినిమయ సరకులు సరఫరా చేస్తుంది రుమేనియా చైనాకు ట్రాక్టర్లు యంత్రపరికరాలు సరఫరా చేస్తుంది

పాకిస్తాన్ విసా విధానంలో మార్పు

న్యూఢిల్లీ డి

రేడియో

మంగళవారం, డిసెంబరు 31
శక 1885 పుష్య 10

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)
ఉదయం 6-30 సుప్రభాతం 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆం వా 6-45 భక్తిరంజని 6-55 సూక్తిముక్తావళి 7-00 తె వా 7-15 వనరంగం; 7-30 రాహీబాయ్ బరోడేకర్ 8-00 ఆం వా 8-15 దేశభక్తి గీతాలు 8-30 అర్ తె శ్రీకంఠన్; 9-00 సమాప్తి

మధ్యాహ్నం 11-30 రాష్ట్రగానం; 12 00 హై రి 12-10 భారతదేశం - చైనాభారం 12-20 వాద్యసంగీతం 12 30 హై రిలే 1-00 వనితావాణి; 1-30 లలిత సంగీతం 1-40 ఆం. వా 1-50 తె వా; 2-00 సమాప్తి

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం వా 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తె వా 7-15 హై రిలే 7 30 మ రిలే 8-30 రేడియో వార్తావాహిని (సమీక్ష) 8-05 ప్రస్తుతాంశం, 9-00 ఆం వా 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-25 లలిత సంగీతం 9-30 మ రిలే 10-30 ఆం వా 10-30 మ రిలే 11-00 సమాప్తి - జనగణమన.

హైద్రాబాద్ - ఎ

40.0 మీ (740 కిలోసై)
ఉదయం 6-30 సుప్రభాతం కార్యక్రమ వివరణ 6-40 ఆం వా; 6-45 వి. రిలే 6-55 సూక్తిముక్తావళి 7-00 తె. వా 7-15 ఈమాటుఏపాట 7-20 సంగీతశిక్షణ (హిందీ) 7-30 హై వి. వలె 7-40 రాగమంజరి 8-00 ఆం వా 8-15 వి రిలే 8-30 వి రిలే; 9-00 సమాప్తి

మధ్యాహ్నం: 11-40 ఉ॥ పాఠశాలలకు 12-10 ఉ॥ పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికులకు 1-00 వి రిలే 1-30 వాద్య గోష్ఠి 1-40 ఆం వా 1-50 తె వా 2 10 ఉ వా; 2-20 హై వి వలె 2-30 సమాప్తి

సాయంత్రం: 6 00 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాం వా 6 15 ప్రస్తుతాంశం 6-20 సుగమసంగీత్ 6-30 నగరవాణి, 7 00 తె వా 7-15 కన్నడ శ్రోతలకు; 7-30 హై వి వలె 8-30 ధ్వి రిలే 8-55 ప్రస్తుతాశం, 9-00 ఆం వా 9 15 ఉ వా 9-30 హై. వి. వలె 10-30 ఆం వా 10-30 హై వి వలె; 11-00 సమాప్తి - జనగణమన

హైదరాబాద్ - బి

42 02 మీ (7140 కిలోసై)
మధ్యాహ్నం: 11 40 హై ఎ వలె 12-10 ఎస్ రాజమన్ముఖం; 12-30 హై ఎ వలె 2-00 ఎస్ రాజమన్ముఖం 2-30 సమాప్తి

60 12 మీ (4990 కిలోసై)
సాయంత్రం 6-00 హై ఎ. వలె 6-20 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7-00 తె. వా 7-15 రేడియో వార్తావాహిని 7-30 మ రిలే 8 55 హై ఎ. వలె 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్ 9-25 లలిత సంగీతం 9-30 మ రిలే 11-00 సమాప్తి-జనగణమన

మద్రాస్ - బి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)
ఉదయం: 6-40 ఆం వా 6-45 సంగీత గానం 7-00 తె వా 7-15 సంగీతమంజరి 7-30 మ ఎ వలె; 8-00 ఆం. వా; 8-15 సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)
41 90 మీ (7160 కిలోసై)
మధ్యాహ్నం 12-00 కార్మికుల కార్యక్రమం (తమిళం) 12-30 సమాప్తి 1-00 కదంబం 1 30 ఆం వా; 1 40 గీతమంజరి 1 50 తె వా 2-00 సమాప్తి

211 3 మీ (1420 కిలోసై)
60 98 మీ (4920 కిలోసై)
సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం 6-00 ఆం వా 6-05 మ ఎ వలె 6-20 వాతావరణ సూచన స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ (తమిళం) 6 30 సంగీతోత్సవం 7-00 తె వా; 7-15 వీణ గోటువాద్యం 7-30 సంగీతోత్సవం 8-55 ప్రస్తుతాంశం 9-00 ఆం వా 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్; 9-30 మ ఎ వలె 10-30 ఆం వా 10 35 మ ఎ. వలె 11-00 సమాప్తి - జనగణమన

కడప

352 1 మీ (1190 కిలోసై)
విశాఖపట్నం
322 6 మీ (930 కిలోసై)
సాయంత్రం 6-00 గంటల నుండి రాత్రి 9-30 గంటల వరకు (హైదరాబాద్ మాత్రమే)

89 42 మీ (3305 కిలోసై)
ఉదయం: 6 30 హై ఎ వలె 7-45 సమాప్తి

60 12 మీ (4990 కిలోసై)
8-00 హై ఎ వలె 9 30 సమాప్తి

డాక్టరుగా నుండండి



ఇంటివద్ద పోస్టు ద్వారా హోమియో చదివి గవర్నమెంటు రిజిష్టర్డు కాలేజి డిప్లొమాపొందండి ప్రాస్పెక్టస్ ఉచితము

వివరములకు:

INDIAN HOMOEOPATHIC COLLEGE (VAV)
JULLUNDUR CITY

టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా బోగోలు గ్రామ పంచాయితీ పరిధిలోని ఈ దిగువ నుదహరించిన పనిని చేయుటకు సీల్డువేయబడిన టెండర్లు 21-1 64 తేదీన సాయంత్రము 4 గంటలకు పంచాయితీ ఆఫీసులో ఎక్జిక్యూటివ్ ఆఫీసరుచే కానీ లేక వారి అనుమతి పొందిన వారిచే గానీ తీసుకొనబడి అదే రోజు సాయంత్రం 5 గంటలకు టెండరుదార్ల సమక్షమున తెరవబడును పదరు పనిమొత్తం ఎస్టిమేటు వివరములు, పరతులు ఆఫీసులో పని చేయు కాలంలో తెలుసుకొనవచ్చును

పని వివరము బోగోలు మార్కెట్ లో స్టాల్సు కట్టుట ఎస్టిమేటు రు 20,000 డిపాజిటు రు 1000

(సం) జి నరసింహారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
బోగోలు పంచాయితీ తే 27-12-63

కీళ్ళు నొప్పిని పోగొట్టుకోండి ఇదుగో అమృతాంజనము

శమనం కలిగించే 10 రకాల ఔషధాలు చేరి ఉండడంచేత అమృతాంజన్ అమోఘమైన శీఘ్ర నివారిణి అతి నాజూకుగా ఉపయోగించుకోవచ్చు కాబట్టి ఒక సీసా నెలల తరబడి వస్తుంది 70 ఏళ్ళు కీర్తిపొందిన నమ్మకమైన ఇంటిమందు అమృతాంజన్ కండల నొప్పులకు, ఒళ్ళుకు, తలనొప్పి, గుండె జలుబు ఇతర నొప్పులు జలుబులు బాదలకుకూడా అమోఘమైనది సంసార ఔషధాలు వాతావరణపు మార్పులు నొప్పులు, జలుబులు ఇతర బాధలు, కలిగిస్తాయి అవసరానికి అనువుగా ఒక అమృతాంజన్ సీసా ఉంచండి.

అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు

అమృతాంజన్ క్రొత్తగా అట్ట పెట్టెలో వస్తుంది సీసా 'అలూ' క్యాప్‌తో సీలు చేసి ఉంటుంది

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు బొంబాయి కలకత్తా ఢిల్లీ

(INT AN 289)

అగ్ని ప్రమాదంలో 30 వేల రూపాయిల ధాన్యం నష్టం

పెక్కలి తాలూకా సీతాపురంలో

పెక్కలి డిసెంబరు 28

నిన్న మధ్యాహ్నం 1 గంటకు పెక్కలి తాలూకా సీతాపురంలోని ఒక పెద్ద వంట కళ్ళంలో అగ్నిప్రమాదం జరిగి 30 వేల రూపాయలు ఖరీదుచేసే ధాన్యరాశి తగులబడి పోయింది చుట్టుప్రక్కల ప్రజలు తోడ్పాటు వలన మంటలు ఇతర కళ్లాలకు వ్యాపించకుండా నిలుపబడ్డాయి

కనీసవేతనాలు కోరితే సాంఘికబహిష్కరణ

వెలిమినీడుహరిజనులపై భూస్వాములదుండగాలు

హైద్రాబాద్, డిసెంబరు 28

కమ్యూనిస్టుపార్టీ హైద్రాబాద్‌జిల్లా సమితి కార్యదర్శి శ్రీ కె కృష్ణమూర్తి ఇబ్రహీంపట్నం తాలూకా వెలిమినీడుగ్రామంలో భూస్వాములు హరిజనులమీద బహిష్కరణ ఆంక్షలుఅమలు జరిపి వాంసిందడాన్ని ఖండిస్తూ ఈ విధంగా ప్రకటిస్తున్నారు వ్యవసాయకూలీ కనీసవేతనాలను అమలుజరపవలసిందిగా కోరినందుకు భూస్వాములు ఆంక్షలు అమలుజరుపుతున్నారు. హరిజనులను బహిష్కరిందడమేగాక వారు తమ భూములలో పండించుకొన్న పంటలను కూడా భూస్వాములు పట్టుకుపోతున్నారని శ్రీ కృష్ణమూర్తి తెలుపుతున్నారు

ఈ దౌర్జన్య దర్యల నెప్పటికప్పుడు తెలుపుతున్నా అధికార్లు చెవిని పెట్టక భూస్వాములకు పరోక్షంగా వత్తాసు నిస్తున్నారని ఆయన ఖండించారు.

ప్రభుత్వం విధించిన కనీస వేతనాల నివ్వాలన్నందుకు వెలిమినీలు హరిజనులపై గ్రామ భూస్వాములు సాంఘిక బహిష్కరణ నమలు జరిపి అనేక హింసల పాల్జేస్తున్నారు దినసరి వెట్టాలు చెయ్యకోవానికి అవకాశం లేకుండా చేస్తున్నారు

సాంఘిక బహిష్కరణను తొలగించవేసి కనీస వేతనాల నమలు జరిపించవేయాలని ఇంతకుపూర్వం జిల్లా కలక్టరుకు తెలియపరచడమయింది కాని రెంటిలో ఏదీజరగలేదు తర్వాత హరిజన నాయకులనూ, భూస్వాముల ప్రతినిధులనూ గలపికొని ఉద్రిక్త పరిస్థితులను తగ్గించవేసేటందుకు చర్చలు సాగించాము. కాని భూస్వాముల మొండితనంవలన అవి సఫలకాలేదు పై పెచ్చు హరిజనులనూ వారియెడ సానుభూతిచూపిన గ్రామీణులనూ బాధపెట్టడం హెచ్చుచేశారు

ఇది చాలదన్నట్లు భూస్వాములు గతంలో హరిజనులకు కౌళ్ళు కిచ్చిన భూములను వాటిలోని పంటలతోసహా స్వాధీనపరచుకో ప్రారంభించారు ఈవిధంగా ఆదుగురు హరిజన కౌలుదారులనుంచి 3600 రూ ఖరీదుచేసే పంటను అపహరించారు

,వీనిని తెలిసినా అధికారులు కదలలేదు ఇప్పుడు సర్పంచ్ మారీచెల్ పోలీస్ ఎబేర్ మొదలయినవారుహరిజననాయకులనూ,ముఖ్యులనూ కొట్టడానికే పథకం వేసుకొని దాడులు కాస్తున్నారు

గ్రామంలో పరిస్థితులు బాల ఆందోళనకరంగా వున్నాయి

ప్రజాతంత్రవాదులయిన ప్రజలందరూ భూస్వాములా స్థానిక వుద్యోగులా దౌర్జన్యాలనూ దుశ్చర్యలనూ ఖండించవలసిందిగా కోరుతున్నా ప్రభుత్వం కలగచేసుకొని హరిజనుల ఆస్తులకు హక్కులకు రక్షణ యివ్వాలనికోరుతున్నా.

చైనా సహాయంతో కార్యండూ - లాసా రహదారి

హాంకాంగ్ డిసెంబర్ 28

నేపాల్ రాజధాని కాఠ్మండూ - టిబెట్ రాజధాని లాసాలమధ్య నిర్మింపబడుతున్న రహదారి పూర్తికావడంతో నేపాల్ చైనాల మధ్య వాణిజ్యం పెరగడానికి అది తోడ్పడుతుందని నేపాల్‌పై పు ఈ నిర్మాణం కొనసాగిస్తున్న ఒక కాంట్రాక్టింగ్ సంస్థ అధ్యక్షుడు శ్రీ మృగేంద్ర బహదూర్ రాణా నిన్న ఇక్కడ చెప్పారు

శ్రీ రాణా పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, నేపాల్ ప్రస్తుతం వాణిజ్యానికై ప్రధానంగా భారత దేశంపై ఆధారపడి వుందని అన్నారు

ఈ రహదారి ఏర్పాటువల్ల చైనావారి ఉన్నిదుస్తులు టిబెట్‌లో ఉత్పత్తి అయ్యే సరుకులకు మారకంగా తమదేశం చైనాకు ధాన్యాన్ని తదితర ఆహార పదార్థాలను అమ్మడానికి అవకాశం కలుగుతుందని ఆయన తెలియజేశారు

శ్రీ రాణా నేపాల్ సైన్యం నుండి ఏడేండ్ల క్రితం రిటైర్ అయ్యారు

కాఠ్మండూ-లాసా రహదారి నిర్మాణానికై చైనా నేపాల్‌కు సాంకేతిక సహాయంతోపాటు 450 లక్షల రూపాయల గ్రాంటుకూడా ఇస్తోందని శ్రీ రాణా తెలియజేశారు ఈ రహదారి నిర్మాణంలో దాదాపు 100 మంది చైనా సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారని, దాదాపు ఒక సంవత్సరంక్రితం ప్రారంభమైన ఈ రహదారి నిర్మాణం మూడేండ్లలో పూర్తికావచ్చని ఆయన చెప్పారు

జనరల్ రాణా కొద్దిరోజులపాటు నేపాలుపై ఇక్కడికి వచ్చారు

బెల్లం, కండసారి చక్కెర రవాణాపై నిషేధం

ప్రభుత్వం తొలగించాలని శ్రీ జయప్రకాశ్ ప్రకటన

రాయపూర్ డిసెంబరు 27

బెల్లం కండసారి చక్కెర ఉత్పత్తి అంతర్రాష్ట్రీయ రవాణాలపై నిషేధాన్ని తొలగించాలని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు

నేడు యిచ్చట విడుదుచేసిన ప్రకటనలో యింకా యిలా చెప్పారు:

జాతీయ అత్యవసర పరిస్థితుల చట్టంక్రింద తెచ్చిన యీ నిర్బంధాలు పందార ఉత్పత్తిని ప్రోత్సహించటానికే ఇందు మూలకంగా పురాతన కాలంనుండి ప్రధానంగా లక్షలాది మందికి వత్తిని కల్పిస్తూ గ్రామీణ పరిశ్రమగా ఉన్న యీ పరిశ్రమను నాశనం చేస్తుంది

ఈ పరిశ్రమ ద్వారా తయారైన వస్తువులను గ్రామీణ ప్రాంతాలలో 70 శాతం ప్రజలు ఉపయోగిస్తారు ఈ నిషేధం మూలకంగా ఉత్పత్తిదారులకు వినియోగదారులకు కూడా దెబ్బ తగులుతుంది

దేశంలో అవసరాలు తీర్చటానికి విదేశాలనుండి ఎగుమతి చేయటానికి యీ నిర్బంధాలను ప్రవేశపెట్టవలసి వచ్చిందని ప్రభుత్వం చెప్పటంలో అర్థం లేదు చెరకు పంట తగ్గుదలవలనా గడచిన కాలంతో ఫ్యాక్టరీలకు పనికాతం చెరకు సరఫరా తగ్గించిన ప్రభుత్వతెలివి తక్కువ విధానం వలనా యీ కొరత ఏర్పడింది.

చెరకు ధర నిర్ణయించటం ద్వారా ఫ్యాక్టరీలకు చెరకు తోలకం ఎక్కువకాదు అనే వాదన నమ్మ వీలులేదు అందువలన అత్యవసర పరిస్థితుల చట్టం అమలు జరపటం అనవసరం ఈ నిర్బంధాలను ప్రయోగించటం మూలకంగా ప్రజల్లో అసంతృప్తి ఎక్కువై, ప్రతిఘటనలే కాకుండా చివరకు ఉత్తరప్రదేశ్‌లో సర్వోదయ వాదులు కూడా ఈ నిర్బంధాలను ధిక్కరించటానికి దారి తీశాయి అందువలన ప్రభుత్వం మరికొంత నష్టం జరగకముందే, తన విధానాన్ని పునః ఎరిశీలన చేసుకొని నిర్బంధాలను తొలగిస్తుందని ఆశిస్తున్నాను

ఈవారంధరలసమీక్ష

విజయవాడ మార్కెటింగు ఆఫీసరు నేడందచేసిన ది 27 12-63 లో అంతమయ్యే వారంలోని ధరల సమీక్ష

(ఒక క్వింటాల్ ధరలు ఒక క్వింటాల్ అనగా 100 కిలోగ్రాములు లేదా 220½ పౌన్లు ధరలు

వాతావరణం ఈ వారం వానలేదు

మార్కెట్టు దిగుమతులు: విజయవాడ మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు యీ వారపు దిగుమతులతో సహా ఉన్న 27 357 క్వింటాల్స్ బియ్యం 3344 క్వింటాల్సుకందులు 15,844 క్వింటాల్సు మినుములు 13,150 క్వింటాల్సు పెసలు 12 243 క్వింటాల్సు శనగలలో ఈ వారం 15 002 క్వింటాల్సు బియ్యం 1982 క్వింటాల్సు కందులు, 3226 క్వింటాల్సు పెసలు 3254 క్వింటాల్సు శనగలు అర్పుకాగా వారాంతమునకు 12 349క్వింటాల్స్ బియ్యం 1362 క్వింటాల్స్ కందులు, 12 618 క్వింటాల్స్ మినుములు 9287 క్వింటాల్సు పెసలు 8989 క్వింటాల్స్ శనగలు మిగిలినవి

(2) నెల్లూరు మార్కెట్టుకు క్రిందటి వారపు నిల్వలు ఈ వారపు దిగుమతులతో సహా ఉన్న 2830 క్వింటాల్స్ బియ్యంలో ఈవారం 1630 క్వింటాల్స్ బియ్యం అర్పుకాగా వారాంతమునకు 1000 క్వింటాల్స్ బియ్యం మిగిలియున్నవి (3) భీమవరం మార్కెట్టుకు క్రిందటి వారపు దిగుమతులతో సహా ఉన్న 19 121 క్వింటాల్స్ బియ్యంలో 9460 క్వింటాల్స్ బియ్యం అర్పుకాగా వారాంతమునకు 9661 క్వింటాల్స్ బియ్యం మిగిలియున్నవి (4) తెనాలి మార్కెట్టుకు క్రిందటివారపు నిల్వలు, ఈ వారపు దిగుమతులతోసహాఉన్న 12 806 క్వింటాల్స్ బియ్యంలో ఈ వారం 2570 క్వింటాల్స్ బియ్యం అర్పుకాగా వారాంతమునకు 10 036 క్వింటాల్సు బియ్యం మిగిలియున్నవి (5) రేపల్లెహార్కెటుకు క్రిందటి వారపు నిల్వలు ఈవారపు దిగుమతులతోసహా ఉన్న 3300 క్వింటాల్స్ బియంలో ఈవారం 893 క్వింటాల్స్‌బియ్యం అర్పుకాగావారాంతమునకు 2407 క్వింటాల్స్ బియ్యం మిగిలియున్నవి

ధాన్యం మొదటి రకం: బందరులో రు 1 పెరిగినది చిత్తూరులో నంబర్లు రు 2-33 తగ్గినది రెండవ రకం కాకినాడలో రు 1-01 విజయవాడలో రు 1-33 ధ్వారపూడిలో రు 1-98 ఆముదాలవలసలో రు 1 గుడివాడలో పాతవి రు 1 పెరిగినది గుడివాడలో రు 1 వాలకొల్లులో రు 2 భీమవరంలో రు 1-64, బందరులో రు 1 తగ్గినది

మిల్లు బియ్యం మొదటిరకం గుడివాడలో రు 1 20 పెరిగినది నెల్లూరులో రు 1-58 తగినది రెండవరకం కాకినాడలో రు 1-01 నర్సాపురంలో రు 1 34 పెరిగినది గుడివాడలో రు 1-50 పాలకొల్లులో రు 2-67, బిక్కవోలులో రు 3-50 తగినది

నార రెండవరకం ఆముదాలవలసలో రు 1-34 పెరిగింది మూడవరకం: ఆముదాలవలసలో రు 1-34 పెరిగింది

వేరుశనగ: కాయలు: కందాలలో రు 1-88 ఆదోనిలో రు 3-12 చిత్తూరులో రు 4-90 అనంతపురంలో రు 1-50 నర్సరావుపేటలో రు 1-30 పెరిగినది పప్పు విజయవాడలో రు 12-50 నంద్యాలలో రు 1-25 ఆదోనిలో రు 2 00 చిత్తూరులో రు 3-33 అనంపురంలో రు 1-97 పెరిగినది కడపలో రు 1-26 తగ్గినది, నూనె విజయవాడలో రు 4-00 నంద్యాలలో రు 4-00 ఆదోనిలో రు 2-30 చిత్తూరులో రు 7-31 అనంతపురంలో రు 5-00 విజయనగరంలో రు 5-34 పెరిగింది విశాఖపట్నంలో రు 3-33 తగ్గినది

అపరాలు - కందులు గుంటూరులో రు 5-00 రాజమండ్రిలో 3-00 తగ్గినది మినుములు విజయవాడలో రు 2-00, విజయనగరంలో రు 2-25 ఆముదాలవలసలో రు 2 15 పార్వతీపురంలో రు 2-23 పెరిగినది రాజమండ్రిలో 1-00 తగ్గినది పెసలు పార్వతీపురంలో రు 3-23 పెరిగినది గుంటూరులో రు 2-00 రాజమండ్రిలో రు 2-00 విశాఖపట్నంలో రు 2-30 ఆముదాలవలసలో రు 1-03 తగ్గినది, శనగలు విజయవాడలో రు 1-09 గుంటూరులో రు 2-00 విజయనగరంలో రు 1-14 పార్వతీపురంలో 4-44 పెరిగినది

జీడిపప్పు మోరిలో అమెరికన్ రకం రు 2-00 పెరిగినది వేటపాలెంలో రు 5-00 తగినది ఇండియన్ వేటపాలెంలో రు 5-00 తగినది బద్దలు మోరిలో రు 2-00 పెరిగినది ఎండుక్కలు మోరిలో రు 1-50 పెరిగినది వేటపాలెంలో రు 5-00 తగ్గినది

ఎపుపు దుగ్గిరాలలో కొమ్ములు రు 7-50 కాస్పూరు రకం రు 6-00 పెరిగినది

పచ్చిమిర్చి లావు రకం రాజమండ్రిలో రు 2 50 ఏలూరులో రు 4-00 పెరిగినది సన్నరకం విజయవాడలో రు 2-50 ఏలూరులో రు 3-00 పెరిగినది.

బెల్లం మొదటి రకం పాండూపురంలో రు 1-50 చిత్తూరులో రు 1-17 పెరిగింది రెండవ రకం చిత్తూరులో రు 1-34 తగ్గింది మూడవ రకం పాండూపురంలో రు 2-00 పెరిగినది

పునాకు విజయవాడలో రు 5 పెరిగింది

ఉల్లిపాయలు పాండుపురంలో రు 2-50 పెరిగింది

కొన్నలు అనంతపురంలో తెల్లని రు1-00 పెరిగింది ఎర్రని అనంతపురంలో రు 1-00 నంద్యాలలో రు 1-04 పెరిగినది.

నెయ్యి గుంటూరులో వల్పాడు, దేశవాళీ రకం రు 20-00 పెరిగినది.

మిర్చి జి 2వ రకం గుంటూరులో కొత్తవి రు 14-00 పెరిగినది. పాతవి రు 5-00 తగినది. జి 2వ రకం కొత్తవి గుంటూరులో రు 10-00 పెరిగినది లావు కడపలో రు 0-00 తగినది

కొబ్బరికాయలు కొత్తవి విజయవాడలో రు 10-00 పెరిగినది పాలకొల్లులో రు20-00 తగినది పాతవి: పాలకొల్లులో రు 20 00 తగినది.

భారతీయ యువకునిపై ఆఫ్రికా పోలీసుల తప్పుడు కేసు

జడ్జి మందలింపు

ప్రిటోరియా, డిసెంబరు 27

పోలీసులు తనను మోసంచేసి, దక్షిణాఫ్రికాలోని దుర్నీతిచట్టంక్రింద నేరం చేసేటట్లు చేశారని చెప్పిన దానిపై 22 సంవత్సరాల భారతీయ యువకుణ్ణి నేడు యిచ్చట సుప్రీంకోర్టు న్యాయాధిపతి విడుదల చేశారు

ఈ చట్టం ప్రకారం వివిధ రంగుజాతులవారి మధ్య స్త్రీ పురుష సంబంధాలు నిషేధం

న్యాయాధిపతి ఆర్ ఎల్ తీర్పు చెబుతూ తన పది సంవత్సరాల అనుభవంలోనూ ఒక స్త్రీ శరీరాన్ని ఇలా ఒక తప్పుడు కేసు మోసానికి వినియోగించిన ఉదంతం తన ఎదుటికి రావటం యిదే ప్రథమమనీ యిదే ఆఖరి సారి కూడా అవుతుందని ఆశిస్తున్నానని తెలియ జేశారు పేజర్స్టెటు యీ యువకునికి విధించిన తొమ్మిది హంసాశిక్షను రద్దు చేశారు ఈ యువకుని పేరు సుబేకార్ మూపాగని

శ్రీ గని తరపున వాదించిన న్యాయవాది కోర్టులో మాట్లాడుతూ యీ యువకుడు పోలీసులు మరొక మనిషికొరకు వేసిన వలలో పడ్డాడని తెలియ జేశారు

గని ఒక తెల్లయువతిని తన కారులో ఎక్కించుకువెళ్ళాడు ఈ విషయాన్ని ఆమె పోలీసులకు తెలియజేసి వారు ఏర్పాటుచేసుకొన్న తరువాత గనిని కలుసుకొని చిట్టడవిలోకి తీసుకొని పోయింది తనను ముద్దుపెట్టుకోటానికి అంగీకరించింది లాలించటానికి ఒప్పుకుంది

స్త్రీపోత్సహించి రెచ్చగొట్టింది ఆమె అని న్యాయవాది వాదించారు

భారత్‌లో మొదటి డీసెల్ రైల్వేఇంజన్

న్యూఢిల్లీ డిసెంబరు 28

వెనారస్‌వద్ద ఈమధ్యనే కేంద్ర ప్రభుత్వం నిర్మించిన రైల్వే డీసెల్ ఇంజన్ల ఉత్పత్తి కర్మాగారంలో తయారైన ప్రథమ డీసెల్ రైల్వే ఇంజన్ జనవరి 31 తేదీన విడుదల అవుతుంది

మూడవ పంచవర్ష ప్రణాళికా అంతానికి ఈ కర్మాగారం 183 డీసెల్ రైల్వే ఇంజన్లను ఉత్పత్తి చేయడానికి పథకం రూపొందించుకుంది 1967-68 పంచవర్షాలంతంనుండి ప్రతి సంవత్సరమూ 150 ఇంజన్లను ఉత్పత్తి చేయగలదట.

ఆంధ్రరాష్ట్ర హోమియోపతిక్ వైద్యకళాశాల భవనం



గుడివాడలో నేడు ప్రారంభోత్సవం

గుడివాడ డిసెంబరు 30

ది 29-11-63 న కీర్తిశేషులైన డాక్టరు యం గుర్రాజుగారు కృష్ణాజిల్లా గుడివాడలో 1945 లో ఈ ఆంధ్రరాష్ట్ర హోమియోపతిక్ వైద్యకళాశాలనూ ఆస్పత్రినీ స్థాపించారు డాక్టరు గుర్రాజుగారు వ్యక్తిగత సుప్రసిద్ధ అర్హోపతి వైద్యులు జాతీయోద్యమంలో జైలు శిక్ష అనుభవిస్తున్నప్పుడు (1932) వీరికి తొలిపరిచయం హోమియోపతి వైద్యంపై అభిమానం మొలకలెత్తింది 1936 లో అమెరికావెళ్ళి, పి జి హెచ్ పట్టం పొందారు

స్థాపకులు స్వర్గీయ
డాక్టరు యం గుర్రాజుగారు

తదాది మొన్న శాశ్వతంగా కన్నుమూసేవరకూ హోమియోపతి వ్యాప్తికి అశేష కృషిచేశారు

ఈ హోమియోపతి కాలేజీలో శిక్షణపొందే వారికి నాలుగేళ్ళ కోర్సు ఏర్పాటు చేయబడింది ఇదిగాక ఆరు నెలలు ప్రాక్టికల్ ట్రైనింగు ఉంటుంది రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆమోదించిన సిలబస్ ప్రకారం హోమియోపతి సబ్జెక్టులైన మెటీరియా మెడికా ఫార్మకాలజీమొదలైనవికాక అనాటమీ ఫిజియాలజీ పాథాలజీ మెడిసిన్ సర్జరీ మిడ్‌వైఫరీ గైనకాలజీ హైజీన్ ఎక్స్‌రేథెరపీ అప్లయ్డ్‌అనాటమీ మొదలగునవి బోధింపబడుతున్నాయి ఇవేవీ అవాటమీలో డిగ్రీకన్ కనవరమైన కోవిదరాలు నిలవజేయటానికి కూడా ప్రదేశ్ ప్రభుత్వం చర్యలు అవకాశం కల్పించింది

ఈ కళాశాలను 1958 లో ప్రదేశ్ ప్రభుత్వం గుర్తించింది, తదాది హోమియం డిప్లొమా వైనల్‌పరీక్షలు జరుగుతున్నాయి ఈ డిప్లొమా పొందిన పట్టభద్రులకు ఎ తరగతి వైద్యులుగా ప్రభుత్వశాఖలలో సకల సదుపాయాలూ సమకూర్చబడుతున్నాయి వీరిని అక్కడక్కడా మెడికల్ ఆఫీసర్లుగాకూడా ప్రభుత్వం నియమించడం కద్దు

1960 (21) దట్టం ప్రకారం ఈ సంస్థ రిజిష్టరు చేయబడింది మద్యనిషేధశాఖామంత్రి శ్రీ యం ఆర్ అప్పారావుగారు సంస్థ పాలక వర్గానికి అధ్యక్షులుగా ఉన్నారు

అస్పత్రిలో ఇన్-పేషెంట్లకు 50 పడకలున్నాయి రోజూ మూడువందలమందిదాకా ఔట్ - పేషెంట్లు వైద్యం చేయించుకుంటున్నారు ప్రస్తుతం ప్రసూతి వార్డు ఒకటి ఏర్పాటు చేస్తున్నారు శస్త్ర చికిత్సకుకూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి

నేడు కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రిణి డాక్టరు సుశీలానయ్యర్ ప్రారంభించనున్న కొత్త భవనం సువిశాలమైనది. వీరు డాక్టరు గుర్రాజుగారి చిత్రపటాన్ని కూడా ఆవిష్కరిస్తారు ఈ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ వై రామప్రసాద్ అధ్యక్షత వహిస్తున్నారు

సమాజ వికాస కార్యక్రమాల వైఫల్యం

జయప్రకాశ నారాయణ అభిభాషణ

రాయపూర్, డిసెంబరు 29

ప్రభుత్వం అమలుజరిపే కార్యక్రమాల్లో ప్రజలు పాలొనడానికి ఉత్సుకత చూపనందువల్ల సమాజ వికాస కార్యక్రమాలు దారుణంగా విఫలమయ్యాయని సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ నారాయణ నేడిక్కడ చెప్పారు

గత రాత్రి యిక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ పంచాయితీ రాజ్య పరిపాలనను ప్రవేశపెట్టే విషయంలోకూడ ప్రజలు ఆశాభావాన్ని ప్రకటించడంలేదని ఆయన అన్నారు ఈ ఉభయ రంగాల అభివృద్ధికి రాజకీయాలు ఆటంకంగా పరిణమించాయని చెప్పారు ప్రజాశక్తిని సమీకరించేవి కార్యక్రమమైనా రాజకీయాలకు దూరంగాఉండాలని కూడ ఆయన అన్నారు.

నెం 5761 M - తేదీ 12-12-1963

చిట్ టెండరు నోటీసు

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు సూపరింటెండింగు ఇంజనీరు పి డబ్ల్యు డి అనంతపురం సర్కిల్ అనంతపురం వారిచే వారి ఆఫీసులో దిగువ తెలియపర్చబడిన తేదీలలో సాయంత్రం 3 గంటలవరకు తీసుకోబడును

నెం	పనిపేరు	టెండరు మొత్తము మరియు ఇయర్నెస్ట్ మనీ	టెండర్ల స్వీకరణ తేదీ	టెండర్లు తెరవబడు తేదీ
1	అనంతపురంజిల్లా గుత్తితాలూకా గుల్యం (V) గుల్యంచాంకు పునర్నిర్మించుట	రు సపై 20-50	రు 3700/-	24 1-1964
2	కర్నూలుజిల్లా బనగానపల్లితాలూకా జ్వాలాపురం టాంకు పునర్నిర్మించుట	20-50	4000/-	24 1-1964
3	హార్కాపురంతాలూకా అక్కెపాలెంవద్ద సుద్దవాగుమీద జర్వాయరు నిర్మించుట	30-60	6000/-	22-1-1964
4	కర్నూలుజిల్లా, హార్కాపురం తాలూకా విశ్వనాధపురంవద్ద ధర్మగిరివాగుమీద రిజర్వాయరు నిర్మించుట	20-50	3700/-	22-1-1964
5	కర్నూలుజిల్లా హార్కాపురం తాలూకాలో ధాళ్ల గట్టమ్మోళ్ల కృష్ణారెడ్డిటాంకును పునర్నిర్మించుట	25-50	5000/-	27-1-1964
6	కర్నూలుజిల్లా హార్కాపురం తాలూకాలోని ఏడెవల్లియొక్క వెంకటరెడ్డి టాంకు పునర్నిర్మించుట	20-50	3000/	27-1-1964
7	కర్నూలుజిల్లా తాలమడిపి గ్రామముయొక్క తాలమడిపి టాంకు పునర్నిర్మించుట	25-50	4000/-	27-1-1964

2 నిర్ణీత టెండరు ఫారములు షెడ్యూల్ల మొదలైన వివరములు కావలసినవాడు దరఖాస్తు పెట్టుకొని పైన తెల్పిన ధర చెల్లించి మేనేజరు సూపరింటెండింగ్ ఇంజనీరు (ఎ డబ్ల్యు డి) అనంతపురం సర్కిల్ అనంతపురంవారి ఆఫీసులో ఆఫీసు పనిచేయు రోజులలో అనగా 16-1-1964 నుండి 27-1-1964 (రెండు రోజులు కలుపుకొని) వరకు పొందవచ్